# కాలమును మరియు సూచనను ఐక్యము చేయుట

శుభ సాయంకాలము. ఈ రాత్రి ఇక్కడ యుండుట, మరియు ఈ స్థలములో నిలబడుట, ఒక భాగ్యమైయున్నది.

2 ఈ ఉదయమున, నేను దారిగుండా వస్తూయుండగా...నేను ప్రార్థన చేస్తూ, ప్రభువు కొరకు కనిపెట్టుచున్నాను. దారిలో వస్తూయుండగా, నేను రేడియో త్రిప్పాను, నల్ల జాతి సోదరుడైన, సోదరుడు స్మిత్, (ఈ ఉదయమున మీరందరూ ఆయన మాట్లాడుటను విన్నారా? మీలో ఎవరైనా?) అది ఓహియో నొద్ద అని నేను నమ్ముతాను. ఎవరో అతని యొక్క బోధను గూర్చి నాకు చెపుతున్నారు, "నీవు తప్పక, ఆ రీతిగా ఆయన మాటలు వినుటకు త్రిప్పాలి."

3 ఈ ఉదయము, నేను అతనిని చూచుట సంభవించింది. ఈ రోజున పాపము లోకములో ఎలా విస్తరించిపోయిందో, అతడు చెప్పుచున్నాడు... నేను దాని నుండి ఇంకా కొంచెము ముందు స్టేషనుకు త్రిప్పాను, అప్పుడు మరొకరి బోధను విన్నాను. నేను ఇక్కడకు వచ్చే సమయానికి, ఈ ఉదయము నేను ఆలయములోనికి వచ్చే సమయానికి, ఎంతో ఆలస్యమైనట్లుగా కనపడింది. కాబట్టి, ప్రభువు యొక్క సేవలో, నిజానికి ఈ రాత్రి ఇక్కడ యుండుట చాలా భాగ్యము.

4 ఇప్పుడే మన యొద్దనుండి వెళ్ళిన, ఈ చిన్న స్త్రీని గూర్చి, మొన్నటి దినమున సహోదరుడు నెవిల్ ఇచ్చిన వర్తమానము గూర్చి మాట్లాడుచున్నాను. అది మన అందరికి తెలుసు, సహోదరి వీవర్ యైయున్నది. ఈ రాత్రి బాప్తిస్మము పొందబోవు ఇక్కడయున్న ఒక మనిషిని గూర్చి నేను ఆలోచించుచున్నాను; నేను ఆమెకు ఈ కొలనులో బాప్తిస్మము ఇచ్చియున్నాను...వారు ఆమెను ఒక చక్రాల కుర్చీలో తేవలసి యుండిరి. ఆమె క్యాన్సర్ వ్యాధితో చనిపోవుచుండెను, మరియు ఆమె ఆ రాత్రి మాత్రమే జీవిస్తుంది; వైద్యులు ఆమెపై ఆశలను వదులుకొన్నారు, ఆమె తరువాత రోజు ఉదయమున చనిపోవుచుండెను. నేను ఆమె ఇంటిలోనికి వెళ్ళి, దైవిక స్వస్థతను గూర్చి మాట్లాడుటకు ప్రయత్నము చేశాను, మరియు "నీవు నా ఇంటి కప్పు క్రిందకు వచ్చుటకు నేను యోగ్యమైన దానిని కాదు" అని, తిరిగి తిరిగి చెపుతూనే యున్నది. "ఒక సేవకుడు నా గృహము లోనికి వచ్చుటకు నేను యోగ్యమైన దానిని కాదు." "నేను ఒక పాపిని," అని ఆమె అన్నది. "అయ్యా, ఒక పాపిగా చనిపోవుటకు నాకు ఇష్టము లేదు" అని ఆమె అన్నది. కాబట్టి అక్కడయున్న గ్రేస్ వెబ్బర్, నన్ను అక్కడకు తీసుకొని వెళ్ళింది. నేను కూటములలో అలసిపోయి అప్పుడే వచ్చాను; లేఖనములను చదువుచూ, నేను అక్కడ ఆమె కొరకు ప్రార్థన చేయుచుంటిని, మరియు ఆమె రక్షించబడింది. తరువాత, ఆమె కనీసము తన చేతిని పైకెత్తలేకపోయింది, మరియు ఆమె ప్రతి ఒక్కరితో కరచాలనము చేయాలని కోరింది. అప్పుడు ఆమెకు ఏదో సంభవించింది.

5 వారు కరచాలనము చేస్తూయుండగా, ఆమె కోళ్ళ చావిడి లోనికి వెళ్ళి, తిరిగి వచ్చుట నేను దర్శనములో చూశాను. నేనన్నాను, "మంచిది, ఇప్పుడు అది సరిగ్గానే యుండబోవుచున్నది"; అది పద్దెనిమిది సంవత్సరముల క్రితము. ఆమె మార్గమంతటి గుండా, క్యాన్సరుకు ముందుగా దూకింది. ఆమె చనిపోయినట్లైతే---ఏ క్యాన్సర్ వ్యాధితో చనిపోలేదు, ఆమెకు గుండెపోటు వచ్చి, చనిపోయినది. వారు ఆమెను ఆక్సిజన్ గుడారము క్రింద యుంచారు; ఆమె గుండెపోటుతో చనిపోయింది.

6 అప్పుడు నేను ఆలోచించాను, ప్రజలు వెళ్ళుచూ పాడియున్నారు, *అంతలో యేసు వచ్చాడు.* అదే ఖచ్చితముగా సంభవించింది, ఆయన వచ్చి, ఆమె పద్దెనిమిది సంవత్సరములు బ్రతుకునట్లు చేశాడు. నేననుకొన్నాను, అది ఎంత సమయోచితమైనది. బహుశా ఆమె ఆ విధముగా జీవించబోవుచున్నదని ఆమెకు తెలియదు. అప్పుడు, మరలా, ఆమె దానిని తప్పక పొందింది. కాని, అప్పుడు యేసు వచ్చాడని, ఆ భాగమును అక్కడ పాడుట ఎంత సమయోచితమైనది.

7 నేననుకొంటాను, దానికి కొంచెము ముందు, నేను కూటముల కొరకు గొప్పగా ఏర్పాటు చేసుకొన్నాను. నేను ఎంతో ఉద్రిక్తుడనయ్యాను. ఈ ఉదయమున, నేను మెలివేయబడ్డాను, నేను ప్రార్థన చేయడానికి వెళ్ళాను. నేను ఇక్కడే, ఇంటి దగ్గర యున్నాను. నా కుటుంబాన్ని ఆరిజోనా తీసుకువెళ్ళాను, అప్పుడు పిల్లలు స్కూలుకు వెళతారు. నేను విశ్రమించుటకు ఇక్కడే ఉండిపోయాను, సోదరుడు ఉడ్, మరికొందరు సోదరులతో కలిసి, ఈ వచ్చేవారము, వేటకు వెళతాను. మేము కెంటక్కీ వెళుతున్నాము. సరిగ్గా నేను శ్రీమతి. వీవర్ చనిపోయిన దినమున, వచ్చుట సంభవించింది, నేను సరిగ్గా ఆ సమాధి కార్యక్రమములో, సోదరుడు నెవిల్‌కు సహాయము చేయుటకు చక్కగా వుంటుంది.

8 మీకు తెలుసా, ప్రజలు ఫిర్యాదు చేయుటను గూర్చి, నేను ఎక్కువగా చెప్పను. కారణమేమనగా, ఒక స్త్రీ లేక పురుషుడు ఎడతెగకుండా, ఫిర్యాదు చేయుటయే, ఒక నాశనకరమైన సంగతి అని నేను తలస్తాను. "దేవా, ఎల్లప్పుడు దానికి నన్ను దూరముగా ఉంచు," అని నేను అనుకొన్నాను. చూడండి, మీకు తెలుసా, అది ఎల్లప్పుడు విశ్వాసమును బలహీనపరుస్తుంది. మనలో ప్రతి ఒక్కరూ, మనము పెద్దవారమగుచుండగా, నాకు తెలుసు, ఏదో సంభవించుట, మరలా ఏదో సంభవించుటను మనము చూస్తాము. ఆ చిన్న చిన్న విషయములన్నీ, నీవు వృద్ధుడవగుచుండగా, అవి పేరుకుపోతూవుంటాయి, అవి తప్పక ఆలాగు వుంటాయి. అత్యంత నాశనకరమైన సంగతులలో ఒకటి ఏమనగా, సాతానుడు ఒక మనిషి జీవితమునకు, ఒక చిటచిటలాడే వృద్ధపురుషుడుగా లేక స్త్రీగా వారికి కిరీటము పెట్టుటయే. నేను ఆ స్థానమునకు రానని నా నిరీక్షణ. నా భారములను, నేను భరించగలనని నేను నమ్ముతాను, మరియు నా జీవితము దేవుని యొక్క మహిమతో: ఆయన దీర్ఘ శాంతములో, సమాధానముతో, సాత్వికముతో, మంచితనముతో, మరియు పరిశుద్ధాత్మతో నింపబడి, కిరీటము పెట్టబడవలెనని కోరతాను.

9 నా జీవితము గుండా, ఎల్లప్పుడు నన్ను గాయపర్చిన ముఖ్యమైన విషయము ఏమనగా, నా నరముల ఉద్రిక్త పరిస్థితి. నేను బాగా అలసిపోయినప్పుడు,

అప్పుడు నిజముగా చింతిస్తాను. నీ పట్ల ఎవరు శ్రద్ధ వహించలేదనే భావన, నీకు తెలుసా, నీవును కలిగియుంటావు. మరియు అది అధిక మోతాదులో నీకు సంభవించినపుడు, అది ఉద్రిక్తత, అది చేసేది ఆ పనియే. మరి విశేషముగా, అనేకమైన దర్శనములతో నేను, ఆ స్థానమునకు వచ్చినపుడు, నీవు చూడు, అది నన్ను లాగి వేస్తుంది. నేను ఒక వ్యక్తి వైపు చూసినపుడు, “అది ఒక దర్శనము, అనుకొంటాను. కాదు, కాదు, కాదు, అది అది కాదు. అవును! అది కాదా?” నీవు చూడు, ఎలాటి వెల దానితో వెళుతుందో నీవు గ్రహించలేవు. కాబట్టి నీవు ఆశ్చర్యపోతావు. అప్పుడు నీవు ఆలోచించుట ప్రారంభిస్తావు, “మంచిది, మీరు...” అప్పుడు నీవైపు నుండి నీవు ప్రక్కకు వెళ్ళి, ఇలా అంటావు, “ఇప్పుడు, బాగుంది, నేను ఏమిచేశాను? నేను ఇక్కడ యున్నాను. నాకు ఏభై సంవత్సరములు, నేను ప్రభువు కొరకు ఏమియూ చేయలేదు; నేను వృద్ధుడనగుచున్నాను. ఏమిటి...? ఓ, అయ్యో.” మనము దానిని, “విచారపు అలలు,” అని పిలిచేవారము. నా వయస్సులో యున్న కొందరు సోదరులైన మీరు, “విచారపు అలలు,” అని పిలిచేది మీకు గుర్తుంటుంది. పాప్ దానిని గూర్చి మాట్లాడేవాడు, అతని భావము ఏమిటోనని నేను ఆశ్చర్యపడేవాడిని, అతని భావము ఏమిటో నిశ్చయముగా నాకు తెలుసు. నీవు అలాంటి భావనలోనికి వెళతావు, దానిలో ఏదియూ సత్యము కాదు; అది సరిగ్గా నీవే, అది నీకు తెలుసు. చూడు, అది నీకు తెలుసు, అది చేయుచున్నది నీవే.

10 కాబట్టి త్వరలోరానైయున్న ఆ పెద్ద నెట్టబడుట కొరకు, నేను సిద్ధముగాయుండాలని ఎదురుచూస్తాను, మరియు ఇప్పుడు నన్ను నేను కొంచెము నిమ్మళింప చేసుకొనుటకు ప్రయత్నించుచున్నాను. తిన్నగా దానిగుండా...నేను తప్పక న్యూ యార్క్ లోని, ఒక ప్రచార కూటమునకు వెళ్ళవలసియున్నది. తరువాత క్రిందకు ష్రీవ్‌పోర్టుకు రావాలి, మరలా తిరిగి ఫీనిక్సుకు వెళ్ళాలి. తరువాత పశ్చిమం చుట్టూ వచ్చి...అమెరికా సంయుక్త రాష్ట్రముల దక్షిణానికి రావాలి. తరువాత విదేశముల పర్యటన కొరకు వారు ఇప్పుడు ఏర్పాట్లు చేయుచున్నారు, అవి ప్రారంభ సంవత్సరములో, బహుశ మార్చి, ఏప్రిల్ లో వుంటాయి; మేము స్టాక్‌హోం లేక ఆస్‌లో లో ప్రారంభించి, మేము వెళ్ళగలిగినట్లైతే, ఈ యాత్రలో ప్రపంచము చుట్టూ వెళతాము.

11 ఇప్పుడు నేను ఇంటి దగ్గర యున్నాను, ఒక విధముగా విశ్రాంతి పొందుచున్నాను, మరలా నాకై నేను నా శక్తిని కూడగట్టు కొనుచున్నాను. ప్రభువు చిత్తమైన యెడల, కెంటక్కీ నుండి తిరిగి నేను ఆదివారమున వస్తాను. అది బాగుగా యున్నట్లైతే, ప్రభువును సంతోషపర్చుచున్నట్లైతే, సోదరుడు నెవిల్ పరవాలేదనుకుంటే; మంచిది, వచ్చే ఆదివారము ఒక కూటమును కలిగియుండుటకు ప్రయత్నము చేస్తాను, ప్రభువు చిత్తమైన యెడల. సహోదరుడు నెవిల్ ఇష్టపడినట్లుగా, నేను ఇక్కడ యుంటాను. అవునండి. సోదరుడు నెవిల్, దానిని గూర్చి ఇష్టపడినట్లైతే. అతడు ఇష్టపడ్డాడని నా నిరీక్షణ. ఇప్పుడు, చూడండి, తరువాత, ప్రభువు చిత్తమైన యెడల, నేను మీ నుండి కొద్ది కాలము దూరముగా వెళ్ళిపోతాను.

12 నా హృదయములో యున్న చిన్న వర్తమానములు నేను ఏరుకొన్నాను, మీరు చూడండి, దానిని మీకు నేను వ్యక్తపర్చాలని కోరుచున్నాను, మరియు మనము దాని చుట్టూ సహవాసము చేయవచ్చు. ఇప్పుడు, గత కొన్ని దినములలో, వాటిలో

నేను కొన్నిటిని కలిగియున్నాను, అయిదు లేక ఆరు విషయములు. నేను కొన్ని దినములు, ఉడుతల వేటకు బయటకు వెళ్ళాను. ఒక పెన్సిల్ మరియు పేపరు తీసుకొని, నేను అడవులలోనికి వెళ్ళాను. చూడండి? ఇప్పుడు మంచి పగటి వెలుగులోనే, నేను ఎక్కడో ఒక చెట్టుకు ఆనుకొంటాను. నేను నిద్రపోనట్లైతే, నేను ప్రార్థన చేయుట ప్రారంభిస్తాను, తరువాత, ప్రభువు నాకు ఏదైనా ఇస్తాడు, దాని మీద చిన్న నోట్సును నేను వ్రాయుట ప్రారంభిస్తాను, మీరు చూడండి. నా భావము మీకు అర్థమైనదా; నాకు మెళుకువ వచ్చినపుడు నేను లోనికి వెళ్ళి, నా కాగితపు ముక్కను తీసుకొని దానిలోనికి చూస్తాను, ఎక్కడ ప్రారంభించాలో చూస్తాను. అదే ఇప్పుడు సంభవించియున్నది.

13 కాబట్టి ఇప్పుడు, ప్రభువు చిత్తమైన యెడల, ఆ పెద్ద వర్తమానములను నేను కుదిస్తాను, మీరు చూడండి; లేనిచో అది కొన్ని గంటలను తీసుకొంటుంది. ఆ క్లుప్తమైన పనిచేయుటకు, గతరాత్రి చికాగో నొద్ద, ముప్పయి నిముషములు మాట్లాడుటకు ప్రభువు నాకు సహాయము చేశారు. ఎవరో వచ్చి ఇలా అన్నారు, “అది నీలో యున్నదని నేను అనుకోను, కాని నీవు దానిని చేసావు!” కాబట్టి, మీరు చూశారా, రెండు, రెండున్నర గంటలు, లేక మూడు గంటలనుండి, అరగంట వర్తమానము. కాబట్టి, ఈ రాత్రి మిమ్ములను ఎక్కువ సేపు యుంచకుండా, బహుశ దానినే అలవాటు చేసుకొనుటకు, నేను త్వరపడతాను.

14 ప్రభువు మిమ్మును దీవించును గాక. నేను ఎక్కడకు వెళ్ళినప్పటికి లెక్క కాదు, ఇక్కడ యున్న ఈ ఆలయము వంటి స్థలము ఎక్కడ లేదు. ఇది గృహము, తియ్యని గృహము. నేను వీవర్ కుటుంబమునకు నా సంతాపమును తెలియచేస్తాను. ఈ ప్రశస్తమైన నల్లజాతి సోదరుడు, వెళ్ళక ముందు, కొంచెము కాలము క్రితము, నేను అతనితో ప్రార్థించాను, ఒక చక్కని గుణశీలముగలవాడు. ఇప్పుడు అతడు దేవునితో గృహములో యున్నాడు, అది అంతా సమాప్తమైనది. నీవును ఎలాగైనా వెళ్ళిపోవలసియున్నది, మన అందరికి అది తెలుసు. కాబట్టి వారి ఆత్మలు, ప్రభువు యొక్క శాంతిలో విశ్రమించును గాక, మరియు, అదిగో ఒక దినమున మనము వారితో చేరబోవుచున్నాము, అక్కడ వ్యాధి లేదు, చింతలేదు, మరణము లేదు. అప్పటి వరకు, సువార్త కొరకు మనము ఏమి చేయగలమో, సమస్తమును చేద్దాము.

15 ఉద్రేకము గురించి మాట్లాడుచున్నాను, ఈ ఉదయమున దాని గూర్చి ప్రార్థించుచుంటిని. నీకు ఉద్రేకము లేనట్లైతే, నీవు ఏమి చేస్తావు? దానిని గూర్చి కొంచెము ఆలోచించండి. ఉద్రిక్తత మన జీవితములో ఒక భాగమైయున్నది. నేను దానిని గూర్చి ఆలోచించినపుడు, అది నన్ను ఒక రకముగా ప్రోత్సహించింది. నీకు ఉద్రేకము లేనట్లైతే, నీకు భావోద్రేకములు లేనట్లైతే, నీవు ఒక పాత ఆట బొమ్మవలె యుంటావు. నీవు పని చేయగలుగునది అక్కడ ఏమియు యుండదు. ఒక భార్య భర్తల వలె యున్నది, ఆమె ఏదైనా చేయగోరినట్లైతే, మరియు వారు ఏకముగా కలసి పని చేయగోరినట్లైతే (విశేషముగా క్రైస్తవులు), మరొకరు ఏదో చేయాలనుకొన్నారు...అప్పుడు మీరు ఒక్కటిగా వచ్చినపుడు...నీవు ఏమిచేశావు, ఆమె ఏమిచేసిందో కనుగొంటారు, అప్పుడు ఉద్రేకము మిమ్మును ఏకముగా తెస్తుంది. ఎవరో నీకు దానిని చెపుతారు, “బాగుంది,” అన్నాడు, “నీవు మంచిగా లేనందున ఆమె ఎంతో ఉద్రేకము గుండా వెళ్ళింది, లేక భార్య మంచిగా లేనందున

భర్త ఉద్రేకములోనికి వెళ్ళాడు. తరువాత అది అంతయూ క్షమించబడినపుడు, నీవు ఆయనను గూర్చి ఎలా భావిస్తావో చూడు. అయ్యో-..." చూడు, నీకు తప్పక ఉద్రేకము యుండవలసియున్నది. అంతవరకే.

16 భావోద్రేకములను గూర్చి కొంచెము ఆలోచించండి, నీకు ఏమియు భావోద్రేకములు, లేక ఏ నొప్పులు లేకపోతే? అక్కడ ఏ మాత్రము నొప్పి లేకపోతే ఎలా యుంటుంది? నీకు భావోద్రేకములు అస్సలు లేకపోతే. చూడండి? నీకు భావోద్రేకము లేకపోయినట్లైతే, అప్పుడు నీ జ్ఞానేంద్రియములన్నియు పోయినవి. చూడండి? కాబట్టి, చూడండి, సమస్తమూ, ఎలాగైనా తిన్నగా యున్నది. "దేవా, దానికి నిలబడునట్లు మాకు కృపనిమ్ము," అదే సంగతి. మనము సరిగ్గా ఆ కృపతో నిలబడినట్లైతే, అక్కడ నిలబడి చెప్పు, "ఈ జీవితము ముగించబడినపుడు, ఆవలి వైపున గొప్ప జీవితములోనికి వెళ్ళుటకు, మనము ఎదురుచూస్తున్నాము." ఇప్పుడు, ఈ కార్యములన్నియూ ఒక ఉద్రేకమైయున్నవి.

17 అదేమనగా, కొందరు ప్రజలు, "నీవు చింత నుండి స్వేచ్ఛగా యున్నావని," క్రైస్తవ్యమును పరిచయము చేయుటకు కొందరు ప్రయత్నిస్తారు. లేదు, నీవు స్వేచ్ఛగా లేవు. "నీవు ఉద్రేకము నుండి స్వేచ్ఛగా యున్నావు." ఓ, లేదు! నీవు ఒక క్రైస్తవుడుగా మారినపుడు, నీవు ఉద్రేకమును కలుపుతావు, ఎందుకనగా నీవు ఒక రకముగా తటస్థముగా వెళతావు, బయట అక్కడ ఏమున్నప్పటికి, ఏమి చేయాలో దానిని చేయకుండా సంతోషముగా అదృష్టముగా వెళతావు.

18 అయితే నీవు ఒక నిజ క్రైస్తవుడిగా మారినపుడు, ప్రతి క్షణము నీవు ఆశ్చర్యపడుతుంటావు, "నేను నా ప్రభువును సంతోషపర్చుచున్నానా? నేను ఆయన నుండి వినగలిగినట్లైతే!" అది నిన్ను ఉద్రేకములో యుంచుతుంది, నీవు జాగ్రత్త వహించునట్లు చేస్తుంది. నీవు ఏమైయున్నావో, అదే నిన్ను తయారుచేస్తుంది. కాబట్టి అన్నిటి తరువాత, ఉద్రేకము ఒక దీవెనయైయున్నది. నీవు అది చూస్తున్న విధానములోనే అదియున్నది. అది నీవు సరిగ్గా దానివైపు చూస్తున్న విధానమైయున్నది. చూడండి? నీవు అవతల ప్రక్క చూస్తున్నట్లయితే-.. అక్కడ——అక్కడ-..నీవు అవతల దానికి రెండు ప్రక్కలను కలిగి యుంటావు, నీవు చూడు. కాబట్టి రెండు ప్రక్కలను చూడాలి.

19 కాబట్టి ఒత్తిడి-..నేననుకొంటాను, "ఓ, అయ్యో, ఈ ఒత్తిడి ఏమిటి? నేను ఒత్తిడి లేకుండా జన్మించియున్నట్లైతే." బాగుంది, నేను ఈ ఒత్తిడిని కలిగియుండక పోయినట్లైతే, నేను ఏమైయున్నానో, ఆ విధముగా నేను యుండియుండేవాడను కాదు. బహుశ, నేను ఒక క్రైస్తవుడనై యుండేవాడను కాదు. అది ఒత్తిడియే, యేసుక్రీస్తు నొద్దకు నన్ను నెట్టియున్నది. చూడండి? కాబట్టి, అది నాకు ఒక ఆశీర్వాదకరమైన విషయముగా యున్నది.

20 కాబట్టి అప్పుడు పౌలు చెప్పినట్లుగా, అతడు ఆ ఒత్తిడిని, లేక మరో అలాటి దానినేదో అతడు కలిగియుండగా, అతని గుండా దానిని తీసివేయమని, ముమ్మారు అతడు ప్రభువును సంప్రదించాడు. ప్రభువు అన్నాడు, "పౌలా, అయ్యో-..పౌలా, నా కృప నీకు చాలును."

21 అతడన్నాడు, “అలాగైతే, నా బలహీనతల యందే నేను అతిశయిస్తాను. తరువాత నేను ఎప్పుడు బలహీనుడనో, అప్పుడే నేను బలవంతుడను.” చూడండి? అది దేవుని చిత్తము కొరకై యున్నంత వరకు, అది మంచిదే.

22 ఇప్పుడు, అది ఎంతో తీవ్రముగా నన్ను బాధపెట్టినప్పుడు, అది నన్ను భయపెట్టింది, అప్పుడు నేను ఒకసారి ఆయనను సంప్రదించాను. దరిదాపుగా ఎనిమిది లేక పది సంవత్సరముల క్రితము, ఆయన నాతో చెప్పాడు, “అది మరలా ఎన్నడూ నిన్ను భయపెట్టదు.” తరువాత అది ఎన్నడూ అది నన్ను భయపెట్టలేదు. లేదండి; దానిని గురించి కలతపడవద్దు. నేను దానిని స్పృశిస్తాను, అయితే అది అక్కడ యున్నదని నాకు తెలుసు; కాని ఆలాగునే నేను ముందుకు వెళతాను, కారణమేమనగా, అది నన్ను ఎంతమాత్రము భయపెట్టదు, దానికి ఎంతో కృతజ్ఞుడను.

ఇప్పుడు, “అది ఇక ఎంతమాత్రము ఉండదు,” అని ఆయన చెప్పేవాడే, కాని, “నీవు ఇక ఎంత మాత్రము భయపడవు,” అని అన్నట్లుగానే అదియున్నది.

23 కాబట్టి అది సంభవించుట ఆయన చిత్తమైయున్నది, కాబట్టి నేను దానిని హత్తుకొని, “ప్రభువా, నీకు వందనములు అని చెప్పి, నేను ఆ మార్గములోనే నడుస్తాను.”

24 ఇప్పుడు, ఒక క్షణము ప్రార్థన కొరకు మన తలలను వంచుదాము. ఎక్కడైనా ఒక ప్రత్యేకమైన విన్నపమున్నదా? (అక్కడ చేతిరుమాళ్ళు ఉంచబడుటను నేను చూస్తాను.) మీ చేతిని ఎత్తండి. ప్రభువా, నీ బిడ్డలలో ప్రతి ఒక్కరిని దీవించుము.

25 మా పరలోకపు తండ్రీ, నీ గొప్ప, ఘనమైన కరుణా సింహాసనాన్ని ఇప్పుడు మేము సమీపించుచున్నాము, ఏలయనగా రావలసినదిగా మేము అడగబడ్డాము. యేసుక్రీస్తు యొక్క ఆజ్ఞమీద మేము వచ్చుచున్నాము. మా చింతలన్నిటితో మేము వస్తున్నాము, మరియు మా చింతలన్నిటిని ఆయన పై ఉంచుతున్నాము, కారణము ఆయన మా కొరకు శ్రద్ధ వహిస్తాడు. ఆయన మన కొరకు శ్రద్ధ వహిస్తాడని ఎరుగుట, ఎలాటి గొప్ప ఆదరణ. పరలోకపు గొప్ప దేవుడు, సృష్టికర్త; మాకొరకు, ఆయన సృష్టి కొరకు శ్రద్ధవహిస్తాడు. ప్రభువా, దానిని బట్టే మేము ఎంతో సంతోషిస్తాము. మేము జీవించుచున్న ఈ సమయములో ఎలాటి ఆదరణ, నీ వాక్యము మాత్రమే. అదియే మా యొక్క ఆదరణ, నీ వాగ్దానము. నీ వాగ్దానములో, మా మనవులను తెలియజేయుమని నీవన్నావు, “నా నామమున మీరు నన్నేది అడిగినను, దానిని చేతును.” ఈ గొప్ప వాగ్దానములన్నియూ: “అడుగుడి, మీకు ఇవ్వబడును. ఈ కొండతో ‘కదులుము’ అని చెప్పి, సందేహించని యెడల, అది కదిలిపోతుంది.” ఈ వాగ్దానములన్నీ, మేము వేటిని అడుగుచున్నామో వాటి నుండి పొందగలము.

26 ప్రభువా, చేతులు పైకెత్తబడినవి, వారికి ఏదో అవసరమైయున్నది. వారి అక్కర నీకు తెలుసు; తండ్రీ, దానిని దయచేయుము. నా చేతులు వారితో ఎత్తబడినాయి, వారి ప్రార్థనలతో నా ప్రార్థనను ఉంచాను. ఈ బల్లపై ఇక్కడ, చేతిరుమాళ్ళు ఉంచబడినాయి. ఓ, ప్రభువా, ప్రజలు ఎలాటి సాహసముగల విశ్వాసముతో యున్నారో- - -రోగుల కొరకు ప్రార్థించుట ద్వారా, అది దాని ద్వారా నీవు నన్ను దీవించునట్లు కనబడుచున్నది. అది ఏమైనా, ఎక్కడైనా, నేను ఎక్కడకు వెళ్ళినా,

అది ఏదో రోగుల కొరకు ప్రార్థన చేయుటయేయై యున్నది. దేవా, ఇప్పుడు నాకు సహాయము చేయుము. ఈ చేతిరుమాళ్ళు ఇక్కడ యుంచబడియున్న వాటి యొక్క ప్రజల మనవులను నీవు దయచేయుమని, నేను యథార్థముగా ప్రార్థించుచున్నాను. నీ కనికరము వారి మీద ఉండును గాక.

27 ప్రభువా, సహోదరి హిక్స్ క్యాన్సర్‌తో బాధించబడుచూ, ఎక్కడ నుండో ఇక్కడకు విమాన ప్రయాణము చేసి, ప్రార్థించబడుటకు వచ్చియున్నది; మీరు ఆమెను ఇక్కడకు తీసుకొని రాగలరా అని తెలుసుకొనగోరుచున్నాను. నేను ప్రార్థించుచున్నాను, దేవా, ఆ వ్యక్తి యొక్క జీవితమును ఉండనిమ్ము; దానిని దయచేయుము. నా చిన్న మేనల్లుడు, మిక్కీ, అక్కడ రోగిగా విపరీతమైన జ్వరముతో పరుండి, వాంతి చేసుకొనుచున్నాడు; నేను ఇప్పుడే తలుపు విడిచి బయటకు వచ్చాను. ప్రభువా, విశ్వాససహితమైన ప్రార్థనను మేము చేసియుండగా, నీవు దానిని ఆపావు, నేను నీకు ఎంతో కృతజ్ఞుడనైయున్నాను, నేను ఆ గదిని విడువక ముందే జ్వరము ఆ బిడ్డను విడిచిపెట్టింది.

28 ప్రభువా, ఇప్పుడు...ఈ కార్యములన్నిటి కొరకు నీకు వందనములు. ఇప్పుడు, నీ వాక్యము పై మాట్లాడుట నా వంతుపై పడింది. ప్రభువా, నీ వాక్యమును మాకిమ్ము. "నీ వాక్యము సత్యమైయున్నది." ఈ వారమంతా మేము కాపాడబడుటకు, వాక్యము నుండి, వాక్య వాగ్దానముల నుండి ఈ రాత్రి, చేదుకొనుటకు, మా ఆత్మలకు కృపను అనుగ్రహించుము; దానిని దయచేయుము. మా కాపరిని, ఈ సాహసమైన ఆత్మను, ఆయన భార్యను, ఆయన పిల్లలను, పెద్దలను, ధర్మకర్తలను, ఈ భవనము లోనికి, మరియు బయటకు వెళ్ళే ప్రతి వ్యక్తిని దీవించుము; తండ్రీ, దయచేయుము. యేసు క్రీస్తు నామములో ఈ దీవెనలను అడుగుచున్నాము. ఆమేన్.

29 ఇప్పుడు, ప్రభువు యొక్క వ్రాతల నుండి, రెండు స్థలములలో నేను చదవగోరుచున్నాను. మొదటగా కీర్తనలు, 86 వ కీర్తన చదువగోరుచున్నాను. తరువాత పరిశుద్ధ మత్తయి సువార్త, 16 వ అధ్యాయము 1 నుండి 3 వచనములు. ఈ కీర్తనలో ఒక భాగమును నేను చదువగోరుచున్నాను, దానిలో మొత్తము కాదు, కాని 11వ వచనము వరకు, అది దానిలో సగము కంటే కొంచెము ఎక్కువుగా యున్నది.

30 నేను దానిమీద బోధించక ముందు, నేను ఒక అంశముగా దానిని పిలిచినట్లైతే, దీనిని నేను ప్రకటిస్తాను: *కాలమును మరియు సూచనను ఐక్యము చేయుట*. "కాలమును మరియు సూచనను ఐక్యముచేయుట," అది చిక్కుయైనదిగా వినపడుతుంది. *ఐక్యమగుట*; చూడండి? కాలము; కాలమును ఐక్యము చేయుట, అది ఇప్పుడు అదేయైయున్నది. కాలమును ఐక్యము చేయు సూచన.

31 86వ కీర్తనలో, దావీదు యొక్క ప్రార్థన.

*యెహోవా, నేను దీనుడను దరిద్రుడను. చెవియొగ్గి నాకుత్తరమిమ్ము.*

*నేను నీ భక్తుడను నా ప్రాణము కాపాడుము. నా దేవా, నిన్ను నమ్ము కొనియున్న నీ సేవకుని రక్షింపుము.*

*ప్రభువా, దినమెల్ల నీకు మొఱ్ఱపెట్టుచున్నాను. నన్ను కరుణింపుము.*

*ప్రభువా, నా ప్రాణము నీ వైపునకు ఎత్తుచున్నాను. నీ సేవకుని ప్రాణము సంతోషింపజేయుము.*

*ప్రభువా, నీవు దయాళుడవు క్షమించుటకు సిద్ధమైనమనస్సు గలవాడవు. నీకు మొఱ్ఱ పెట్టు వారందరి యెడల కృపాతిశయము గలవాడవు.*

*యెహోవా, నా ప్రార్థనకు చెవి యొగ్గుము. నా మనవుల ధ్వని ఆలకింపుము.*

*నీవు నాకు ఉత్తరమిచ్చువాడవు. గనుక నా ఆపత్కాలమందు నేను నీకు మొఱ్ఱపెట్టెదను.*

ఓ, అది రమ్యముగా లేదా? "నీవు నాకు ఉత్తరమిచ్చువాడవు."

*ప్రభువా, దేవతలలో నీవంటివాడు లేడు నీ కార్యములకు సాటియైన కార్యములు లేవు.*

*నీవు సృజించిన అన్యజనులందరు వచ్చి, నీ సన్నిధిని నమస్కారము చేయుదురు, నీ నామమును ఘన పరచుదురు.*

*ప్రభువా, నీవు మహాత్త్యముగల వాడవు, ఆశ్చర్యకార్యములు చేయువాడవు నీవే అద్వితీయ దేవుడవు.*

ఇప్పుడు వినండి.

*యెహోవా, నేను నీ సత్యము ననుసరించి నడుచుకొనునట్లు నీ మార్గమును నాకు బోధింపుము. నీ నామమునకు భయపడునట్లు నా హృదయమునకు ఏక దృష్టి* (ఐక్యత! చూడండి?) *కలుగుజేయుము.*

32 ఇప్పుడు, నేను, కాలమును మరియు సూచనను; ఐక్యము చేయుటను తీసుకొంటాను. ఇప్పుడు పరిశుద్ధ మత్తయి 16వ అధ్యాయమును తీసుకొంటాను.

*అప్పుడు పరిసయ్యులును సద్దూకయ్యులును వచ్చి ఆయనను శోధించుటకు, ఆకాశమునుండి ఒక సూచక క్రియను తమకు చూపుమని ఆయనను అడుగగా.*

*ఆయన ఇట్లనెను. సాయంకాలమున మీరు...ఎఱ్ఱగా యున్నది గనుక వర్షము కురియదనియు.*

*ఉదయమున ఆకాశము ఎఱ్ఱగాను మబ్బుగాను ఉన్నది గనుక, నేడు గాలివాన వచ్చుననియు చెప్పుదురుగదా, మీరు ఆకాశ వైఖరి వివేచింప నెరుగుదురు గాని యీ కాలముల సూచనలను వివేచింపలేరు?*

ప్రభువు తన దయగల దీవెనలను చదవబడిన వాక్యమునకు చేర్చును గాక.

33 ఇప్పుడు, మనము ఈ ఐక్యతను గూర్చి మాట్లాడుచున్నాము, కాలమును ఐక్యము చేయుచున్నాము; కాలమును ఐక్యము చేయు సూచన. చూడండి, గత లేఖన పఠనములో, యేసు ఇక్కడ యుండి యున్నాడు, కాలమును గాని, కాలము యొక్క సూచనను గాని వివేచించనందున, ఆయన ఆనాటి మతనాయకులను గద్దించుచున్నాడు. ఇప్పుడు, అది ఎల్లప్పుడు ప్రజలకు ఒక గొప్ప కార్యమైయున్నది, చూడండి, నీవు *జీవించుచున్న* కాలము యొక్క సూచనను వివేచించుట;

ఎందుకంటే దేవుడు దానిని తేటగా వ్రాస్తున్నాడు, కాబట్టి దాని నుండి ఎవ్వరునూ తప్పించుకొనలేరు.

34 ఇప్పుడు, సాధారణముగా, ఇతర సేవకుల నుండి, బైబిలు కాలములోని ఇతర సేవకుల నుండి నేను దానిని ఏరుకొంటాను (నోవహు కాలములోని సూచన వలె, దానియేలు కాలము లోని సూచన——వివిధమైన సూచనలు, అలాటివి), కాని ఈ రాత్రి నేను వాటిని దాటి, కొంత సమయమును ఆదా చేయుటకు, కాలము యొక్క సహజమైన సూచనను, వారికి ఇచ్చుట ఎల్లప్పుడు దేవుని మార్గమైయున్నది, ఆ ప్రకారము సరిగ్గా అది ఏ సమయమై యున్నదో ప్రజలు గ్రహిస్తారు. ఈ పరిసయ్యులు వారి కాలమును ఎరిగియుండవలసిన వారు. వారు తప్పక ఆ కాలము ఏమైయున్నదో ఎరిగియుండవలసియున్నది. మరొక స్థలములో ఆయన చెప్పాడు, "మీరు నన్ను ఎరిగియుంటే, నా దినము కూడా ఎరిగియుండే వారు." చూడండి? అది మనము గ్రహించవలసిన గొప్ప సంగతి. చూడండి, "గ్రహింపు లేకుండా!"

35 వారు ఈలాగు చెప్పియున్నారని, వారు ఎల్లప్పుడు ప్రవక్తలను గూర్చి సూచించేవారు, "ప్రభువు యొక్క దర్శనముల నుండి అతడు గ్రహింపును కలిగియున్నాడు. మరియు ప్రభువు యొక్క వాక్యము, పూర్వకాలము ప్రవక్తల యొద్దకు వచ్చేది." చూడండి, ప్రభువు యొక్క వాక్యము ద్వారా, ప్రవక్తల ద్వారా, వారు గ్రహింపును కలిగియున్నారు. తరువాత ప్రవక్తలు ఒక సూచన నిచ్చారు. ఒక మనిషి ఒక ప్రక్కన ఎంతోకాలము పండుకొనియున్నట్లుగా, తరువాత మరొక ప్రక్కకు తిరిగి పండుకొన్నట్లుగా యున్నది. ఒక మనిషి తన వస్త్రములు తీసివేసినట్లుగా. ఓ, వారు జీవించుచున్న కాలములో, వారు ఆ సూచనను చూపుటకు ఎన్నో కార్యములు చేసియున్నారు. దేవుడు భూమ్యాకాశములను తయారు చేశాడని మనకు తెలుసు, కాబట్టి తన పనిని ఆయన ప్రణాళిక వేసి, ఒక సూచన ద్వారా ఆయన సమయమును వివరిస్తాడు, అదే దేవుడు ఈ దినమున జీవిస్తున్నాడు. కాబట్టి మనము జీవించుచున్న కాలములో, ఎక్కడో ఎవరో దానిని దాటి వేయుచున్నారు. చూడండి? మనము గ్రహించగలుగునట్లు, ఒక ఖచ్చితమైన సూచన నివ్వకుండా, దేవుడు ఈ సంగతులను సంభవించనియ్యడు.

36 ఇప్పుడు ఈ విషయములో ఇక్కడ, మతనాయకులు, దానిని సరిగా చదువుటలేదు. అది అప్పుడు యున్నట్లుగానే ఇప్పుడును యున్నది, ఇదే కాలమని వారు తలంచలేదు. వారు చక్కగా నెమ్మదిగా జీవించుచున్నామని అప్పుడు తలంచిరి, కాబట్టి వారు మెస్సీయా కొరకు ఎదురుచూచుటలేదు. యేసు అన్నాడు, ఆయన రాకడ "రాత్రి వేళ దొంగవలె యుంటుంది" అని, ప్రజలు ఆయన రాకడను గూర్చి అలక్ష్యముగా యుంటారు. కాని కొందరు కన్యకలు, వారిలో సగము మంది, వారి దివిటీలలో నూనె కలిగిన వారు, సిద్ధపడినవారు, ఆయనను ఎదుర్కొనుటకు వెళ్ళిరి; వారు ఆ గురుతు కొరకు కనిపెట్టుచుండిరి. చూడండి, ఇప్పుడు ఆ సూచన కొరకు ఎదురుచూస్తున్న వారిని, ఆయన రాకడ యొక్క సూచనను గూర్చి ఎదురుచూస్తున్న వారిని గూర్చియే నేను ఈ రాత్రి మాట్లాడుచున్నాను.

37 ప్రభువు ద్వారా, ఇవ్వబడిన ఈ సూచనలు, విశ్వాసుల కొరకు మాత్రమే ఇవ్వబడినవి. అవిశ్వాసులు ఎన్నడూ దానిని చూడరు. దానికి తిన్నగా పైకి వెళ్ళిపోతారు, వారు దానిని చూడరు. ఇప్పుడు, ప్రభువు యొక్క దూత ఈ

రాత్రి ఈ వేదిక మీద నిలబడియున్నంత నిశ్చయముగా, నేను మిమ్మేలను చూస్తున్నంత యథార్థముగా, నేను దాని వైపు చూస్తున్నట్లుగా; లేక నీవు దాని వైపు చూస్తూ, దానిని చూడలేకపోయినట్లుగా, లేక దానిని చూసియూ, నీవు దానిని చూడలేనట్లుగా అదియున్నది. అది నీకు తెలుసు, అది లేఖనానుసారమైనది; అది కచ్చితముగా సత్యము. మీకు తెలుసా, పౌలు క్రింద పడ్డాడు...వారిలో ఎవరును ఆ వెలుగు చూడలేదు.

38 ఆ జన సమూహము ముందు యోహాను నిలబడియున్నప్పుడు, ఆ వెలుగు అది తిన్నగా అక్కడే యున్నది, అక్కడ నది ఒడ్డు మీద వేలమంది యున్నారు, మతనాయకులు, గొప్ప వ్యక్తులు, ఋషులు యున్నారు. దేవుని యొక్క ఆత్మ పావురము వలె ఆయన మీదకు దిగివచ్చుటయు, “ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు జీవించుటకు నేను ఇష్టపడుచున్నాను,” అని ఒక స్వరము చెప్పుటయు విన్నానని, యోహాను తనకైతాను అన్నాడు. అది యోహాను తప్ప ఎవరును చూడలేదు. చూడండి? అది సరిగ్గా అతని కొరకై యున్నది.

39 ఆ జ్ఞానులు యొక్క సూచన, ఎంత తేటగా యున్నదో మీరు గమనించారా? వారు దానిని చూసియున్నారు, వారు హెబ్రీయులు. వారు నిజముగా ఇండియా దేశపు నక్షత్ర శాస్త్రజ్ఞులు కాదు, వారు హెబ్రీయులై యున్నారు; కారణమేమనగా, వారు తమ నక్షత్ర శాస్త్రమును అధ్యయనం చేయుటకు, వారి విద్యను పూర్తి చేయుటకు వారు అక్కడ యున్నారు. వారు యెరూషలేము వైపు చూసినపుడు, హాము, షేము, యాపెతు అనువారి పుట్టుక దారి యొక్క, మూడు నక్షత్రములను వారు చూశారు, వారు ఆ జాతి నుండియే ప్రతిఒక్కరూ వచ్చారు, మరియు ఆ నక్షత్రములను వారు, వారి పుట్టుక దారిలో వారు చూశారు. అది వారికి ఒక సూచనయై యున్నది, అదేమనగా ఆ నక్షత్రములు వరుసలో యున్నప్పుడు, మెస్సీయా భూమిమీద యున్నాడు.

40 ఓ, అయ్యో! ఆశ్చర్యము లేదు, వారు వచ్చి, “ఆయన ఎక్కడ యున్నాడు? యూదులరాజుగా పుట్టిన వాడెక్కడ? మేము తూర్పున ఆయన నక్షత్రమును చూసి, ఆయనను ఆరాధించటానికి వచ్చాము. ఆయన ఎక్కడ యున్నాడు?” చంటి బాలుడైన మెస్సీయా ఎక్కడో యుండియున్నాడని, వారు ఎరిగియున్నారు, కారణము కాలమును గూర్చిన ఒక సూచనను, దేవుడు మరియు మానవుడు ఒక్కటిగా ఏకమగుచున్నారని, దేవుడు వారికిచ్చాడు. ఎలాటి ఐక్యత, మానవ శరీరములో దేవుడే తన్ను తాను ఐక్యము చేసుకొనుట! మూల సిద్ధాంతము, అన్ని ఐక్యతల కంటే ఎన్నడైనా సంభవించిన అతి గొప్ప ఐక్యత, అది దేవుడు మానవునితో ఐక్యమగుటయే; దేవుడు తనను తాను బాగా కుదించుకొని, తన గుడారమును చాసి, మానవత్వమును తీసికొని, మనలను విమోచించుటకు, మనలో ఒకని వంటి వాడయ్యాడు. ఐక్యత. అది ఏమిటి? అది శాశ్వతముగా దేవునికి మరియు మానవునికి మధ్య సమాధానమును తెచ్చింది; మనము ఎంత కృతజ్ఞత గలవారమై యుండాలి.

41 ప్రతి మనిషికి, నక్షత్ర శాస్త్రజ్ఞులందరికి...ఆ సూచనలు పంపబడలేదని, కొంచెము ఆలోచించండి; ఆ దినములలో ప్రజలు యొక్క గడియారములు నక్షత్రములు. అక్కడ ఒక కావలివాడు, శిఖరము పైకెక్కి, అక్కడ పైన అతడు గమనిస్తాడు. అవి సంచరిస్తూయుండగా, ఆ నిర్ణీతమైన నక్షత్రముల రాశి, అప్పుడు

ఎంత సమయమైయున్నదో, అతడు గ్రహిస్తాడు. మీకు లేఖనములో గుర్తున్నదా, "కావలివాడా, ఎంత వేళయైనది?" ఆ కావలివాడు తిరిగి వచ్చి, అది ఎంత వేళయైనదో, అతనికి చెపుతాడు. చూడండి, వారు సమయమును నక్షత్రముల ద్వారా పాటించారు.

42 ఇప్పుడు, ఇది వింతగా లేదా, ఈ నక్షత్రములు, ఈ ముగ్గురు మనుషులకు ఖచ్చితముగా వరుసలోయున్నవి, మరియు ఏ ఒక్కరూ దానిని చూడలేదు? చూడండి? సరిగ్గా ఖచ్చితముగా వరుసలో యున్నవి. ఇప్పుడు, నీవు లేఖనముతో ఎంతో వరుసగా యుండవచ్చు. చూడండి? ఆ నక్షత్రములు ఐక్యముగా మారినపుడు, తమ్మును తాము ఏకరాశిగా ఐక్యపర్చుకొన్నప్పుడు, ముగ్గురు మనుషులు కూడా, అదే సమయములో ఐక్యమైనారు. ఆయన వాక్యములో నీవు ఎంతగానో ఐక్యమైనపుడు, చివరకు ఈ సంగతులు నీకు యథార్థములుగా మారతాయి, మరియు నీవు వాటిని చూడగలవు, అవి సత్యమని గుర్తించగలవు. చూశారా? కాలము యొక్క సూచన! నీవు దాని పైగా తిన్నగా చూసి, "హ, అది బుద్ధిహీనత!" అంటావు.

43 కాని నీకైతే అది బుద్ధిహీనత కాదు. నీకైతే, నీవు వాక్యముతో ఐక్యమైయున్నావు, అది ఇక్కడ యున్నది. అలాగైతే, పాట్ సోదరుడా, అది పరిపూర్ణముగా వెలుగైయున్నది, ఈ సూచన విశ్వాసితో ఐక్యమగుటను నీవు చూసినపుడు. నేను వారిని గూర్చియే ప్రసంగించుచున్నాను, విశ్వాసిని గూర్చి, కారణము అవిశ్వాసి ఎన్నడూ దానిని చూడడు. ఈ దినమున ఆయన భూమిమీద యున్నట్లైతే, అది ఎలాటి గద్దింపుగా యున్నది; ఈ దినమున మతనాయకులలో అనేక మంది, ఈ సూచనను చదువలేరు; ఇక్కడ ఆలయము నొద్ద రోజూ మనము చదువుచున్న సూచనలు, కార్యములను చూచుటయై యున్నది. ఇతరులు దానిని చదువుచున్నారు, మరియు గోడమీద చేవ్రాతను చూస్తున్నారు, ఇంకనూ అనేకులు దానిని పట్టించుకొనుట లేదు, దానిని కనీసము చూచుటలేదు. అది వారికి ఏమాత్రము ఏమియు కాదు; వారు దానిని గమనించరు.

44 ఇప్పుడు గమనించండి, దీనిలో, ఆయన జాతీయ సూచనలను ఎత్తి చూపాడు. ఇప్పుడు, వారు దీనిని గూర్చి ఆయనను అడిగినపుడు, వారు సూచనలను కోరారు; మరియు సంభవించిన సూచనలను ఆయన వారికిచ్చాడు. ఈ ప్రపంచము ఎప్పుడు అంతమవుతుందో, అంతమునకు సూచన ఏమిటో వారు తెలుసుకొనగోరారు. ఆయన వారికి జాతీయ సూచనలను, లేఖనముల ద్వారా ఎన్నో స్థలములలో, ఆకాశసూచనలను మరియు భూ సంబంధమైన సూచనలు ఎత్తిచూపాడు; ఆయన వారికి సూచనలు ఇచ్చాడు, సూచన, సూచనలు, ఎల్లప్పుడూ ఒక సూచన. ఒక స్థలములో ఆయన వారికి జాతీయ సూచనలను గూర్చి చెప్పినపుడు, ఆయనన్నాడు, "దేశములు యెరూషలేము చుట్టూ ప్రోగవుట, మీరు చూసినపుడు, చూడండి, యెరూషలేము శత్రుసేనలచేత ముట్టడి చేయబడినపుడు, వారి ఇబ్బంది సమీపమైయున్నదని మనము ఎరుగుదుము."

45 ఇప్పుడు, వారు దానిని చేయుటకు ముందు, ప్రపంచము ఐక్యము కావలసియున్నది. యూదులు, వారి కాలమునకు దేవుడు ఇచ్చిన సూచనను, తిరస్కరించినపుడు, ఈ గొప్ప రోమా చక్రవర్తియైన, టైటస్, తన సేనలను వారి చుట్టూ వచ్చుటకు ఐక్యము చేసాడు. ఆ సమయములోనే, టైటస్ తన

సేనలను ఐక్యము చేసి, పట్టణమును స్వాధీనపర్చుకొనుటకు వచ్చాడు. దేవుని ప్రజలకు వ్యతిరేకముగా, దేశములు దానికై అవి, ఐక్యమగుటకు ముందు, మొదటగా, అక్కడ దేవుని ప్రజలు (అని చెప్పుకొనే వారు), దేవుని వాక్యమునకు వ్యతిరేకముగా ఐక్యము కావలసియున్నది. చూడండి, ఐక్యత, ఐక్యమగుట; ఏకముగా ఐక్యమగుట.

46 మనము గొప్ప ఐక్యమగుచున్న కాలములో జీవించుచున్నామని నేను నమ్ముతాను. ఈ ఎర్రని దీపములను, ప్రకాశించుచున్న సమస్తమును నేను తీసుకొంటాను (స్త్రీలు, వారు ఎలా చేస్తున్నారో; పురుషులు ఎలా చేస్తున్నారో; మరియు సంఘములు, వారు ఎలా చేస్తున్నారో), ఈ చిన్న గుంపునకు, నా హృదయమంతటితో నేను చూపునదేమనగా, సరిగ్గా ప్రభువైన యేసు రాకడకు ముందు, ఈ గొప్ప ప్రవచనాత్మకమైన ఘడియలో, దేవుని వాక్యము యొక్క వరుసలో, మనము వరుస కట్టుచున్నాము; ఏకముగా ఐక్యమై సిద్ధపడుచున్నాము.

47 ఇప్పుడు, మీరు చూడండి, టైటస్, దేశములను ఐక్యము చేయుటకు ముందు---ఇశ్రాయేలు తమ్మును తాము, యేసును వారి మెస్సీయాగా నమ్మమని, వారిని నిషేదించుకొన్నారు. వారు ఆయనను తిరస్కరించారు, ఆయనను విసర్జించి, సిలువ వేశారు. వారికి పంపబడిన రక్షణను వారు నిరాకరించిన తరువాత, అప్పుడు, వారు దానిని చేయుటకు తమ్మును తాము ఐక్యము చేసుకొన్నారు. ఇప్పుడు, అది మీ మనస్సులో ఉంచుకోండి: ఆ ఘడియ యొక్క వర్తమానమును నిరాకరించుటకు, తమ్మును తాము ఐక్యము చేసికొనుట! వారు దానిని చేయవలసి యున్నది. తరువాత వారు దానిని చేసినపుడు, అప్పుడు జాతీయ సూచన లోనికి వచ్చింది.

48 దేశములు తమ్మును తాము ఐక్యము చేసుకొనుట ప్రారంభమైంది, మరియు టైటస్, రోమా, గ్రీకు వారి గొప్ప సైన్యముతో చుట్టు ముట్టి, యెరూషలేములోని గోడలను ముట్టడి వేశాడు, మరియు వారు మరణమగు వరకు, ఆకలితో బాధపడ్డారు. గొప్ప చరిత్రకారుడైన జోసెఫస్, వారు చెట్టు బెరడును తిన్నారని మనకు చెప్పాడు. వారు నేల మీద గడ్డిని తిన్నారు. వారు ఒకరి పిల్లలను ఒకరు సహితము ఉడకపెట్టుకొని తిన్నారు; చూడండి, వారు పిచ్చి ప్రజలు వలె యున్నారు. అప్పుడు, చివరగా, టైటస్, యెరూషలేము చుట్టూ, ఆ కొండల మీద కూర్చొని యుండగా, ఆ సేనలు లోనికి వచ్చుటకు కథం తొక్కుచుండగా, ఆ ప్రజలు తాము దేవుని యొక్క చిత్తమును చేయుచున్నామని తలంచారు. ఆ గొప్ప యజమానుడైన ప్రభు యేసు, వారికి దానిని చెప్పుటను వారు తిరస్కరించారు.

49 అక్కడ, వారిలో ఒక్క క్రైస్తవుడు పట్టబడలేదు, కారణము వారు సూచనను చూసి పారిపోయారు. చూడండి? వారన్నారు, "మిద్దె మీద యుండువాడు క్రిందికి దిగి రాకూడదు, పొలములో యుండువాడు, తన అంగీని తిరిగి తీసుకొనుటకు రాకూడదు; అయితే వారు యూదయకు పారిపోవాలి, మరియు మీరు పారిపోవుట చలికాలమందైనను, విశ్రాంతి దినమందైనను సంభవించకుండా ప్రార్థన చేయండి." కారణమేమనగా, శీతాకాలము కొండలు పూర్తిగా మంచుతో యుంటాయి; మరియు సబ్బాతు దినమున గవునులు మూసి వేయబడతాయి, ఆ పరిస్థితిలో ఇప్పుడు వారు పట్టబడతారు. చూడండి? ప్రభువు చిత్తమైన యెడల, ప్రభువు ఆ కార్యములను ఎలా చేస్తాడో, అతి త్వరలో మనము చూద్దాము.

50 ఇప్పుడు గమనించండి, అది అలాగున యుండకూడదని వారు ప్రార్థించారు...ఆలాగున యుండరాదని, దాని కొరకు ప్రార్థించమని, వాటిలో ఒక దానిలో వారు పట్టబడకూడదని, యేసు వారికి చెప్పాడు. వారు వెళ్ళిపోయారు, 'కారణమేమనగా, వారు సూచన వైపు చూశారు, మరియు వారు పారిపోయారు; అక్కడ దానికున్నది అంతే.

51 ఓ, ఈ దినమునయున్న సంఘములు, ఏలాగు మనము జీవించుచున్న ఈ కాలము యొక్క సూచనను తప్పక చూడాలో! మీరు ఎంత త్వరగా పారిపోవాలో అంత త్వరగా కల్వరి నొద్దకు జీవము కొరకు పారిపోవాలి; ఏదో సంఘమునకు కాదు, కానీ యేసు క్రీస్తు నొద్దకు. నీకై నీవుగా, ఆయనతో ఐక్యము కమ్ము, ఏదో సంస్థతో లేక సంఘ సిద్ధాంతముతో కాదు. క్రీస్తుతో ఐక్యము కండి, మరియు అది ఆయనేనాయని నిశ్చయతను కలిగియుండండి. నీవు దేనినైనా తీసుకొనుట కాదు, అది ఆయనేయై యున్నాడని నీవు సరియైనట్లుగా యుండాలి. ఎలాటి ఒక ఐక్యత కాలము!

52 వారు మెస్సీయాను త్రోసి వేసి, తరువాత తమ్మును తాము ఒక సమాఖ్యగా పిలుచుకొని, ఒక గీత గీసుకొన్నారు, మరియు ఎవరైనను యేసును ప్రవక్తగా స్వీకరించినట్లైతే, వారు వారి సంఘముల నుండి వెలివేయబడతారని ఒక కట్టడను చేశారు. మీకు గుర్తున్నదా, ఆ గ్రుడ్డి కన్నులతో కూర్చొండియున్న గ్రుడ్డి బాలుడు? శిష్యులన్నారు, "ఎవరు పాపము చేశారు? అతడా, అతని తండ్రా, అతని తల్లా?"

53 యేసు అన్నాడు, "ఇతడి విషయములో అది ఏది కాదు; కాని దేవుని యొక్క క్రియలు ప్రత్యక్షపరచబడుట కొరకు."

54 గుర్తున్నదా, తల్లి మరియు తండ్రి ఏమియూ చెప్పలేకపోయారని వారన్నారు. వారన్నారు, "ఇతడు మా కుమారుడు, కాని అతడు ఎలా స్వస్థపడ్డాడో మాకు తెలియదు." ఎందుకంటే ఎవరైనను ఆయన ప్రవక్త అని ఒప్పుకొన్నట్లైతే, అట్టి వారిని వెలివేస్తామని యూదులు చెప్పారు.

55 కాని, మీరు చూడండి, దేవుని యొక్క క్రియలు, అదేమనగా ఈ కుర్రవాడు వారి గుంపు వాడు కాదు. అతడన్నాడు, "ఇప్పుడు అది నాకు వింతగా యుంది, ఈ మనిషి ఎక్కడి నుండి వచ్చాడో మీకు తెలియదా, అయినా ఆయన నాకు చూపునిచ్చాడు." చూడండి? ఇప్పుడు, అతడే దానిని చెప్పాడు. చూడండి, అది దేవుని యొక్క క్రియలైయున్నవి. అతడు స్వస్థత నొందియున్నాడు, బాగుంది, అతడు దానిని చెప్పాడు, కారణమేమనగా ఏ త్రాళ్ళతో ఎక్కడ నుండి అతడు కట్టబడలేదు. అతని మీదనే కార్యము చేయబడింది, మరియు అతడు నిశ్చయముగా, తన జీవితములో మొదటి సారిగా చూశాడు.

56 ఇప్పుడు, యూదులు యేసుకు, ఆయన మెస్సీయా వర్తమానమునకు, వ్యతిరేకముగా తమ్మును తాము ఐక్యపర్చుకొన్నారు. ఇప్పుడు అదే కార్యము సంభవించుటను మనము చూస్తాము, అదే కార్యము సరిగ్గా. సంఘమును నాశనము చేయుటకు, కమ్యూనిజం ఐక్యమగుచున్నది, అదొక్కటే మార్గము... సంఘము కూడా దానికై అది, సంఘముల సమాఖ్యగా వర్తమానమును, వాక్యమును నాశనము చేయుటకు, ప్రపంచసంఘముల సమాఖ్యగా మారుచున్నది! వారు, సంఘములు, వాక్యమును త్రోసివేసియున్నారు!

వారు దానిని అంగీకరించలేదు, కారణమేమనగా, అది వారి సంఘుశాఖ సిద్ధాంతమునకు వ్యతిరేకముగా యున్నది; ఎన్ని అగ్ని స్తంభములు, ప్రజలు మధ్యలో వ్రేలాడినను...వారికి లెక్కలేదు, ఎన్ని సంగతులు ముందుగా చెప్పబడిననూ, నెరవేరినను, వారికి లెక్క లేదు, ఈ చివరి దినమున ఆయన వాగ్దానము చేసిన గొప్ప సూచనలు; వారు దానిని చేయలేరు.

57 అందుచేత, వారు తమ్మును తాము ఐక్యము చేసుకొనుచున్నారు, వాటిని చదువుచున్న, మీ సంఘుకాపరి, అనేకులు మీకు దానిని చెప్పగలరు, ప్రపంచ ఐక్య క్రైస్తవ ఉద్యమమును వారు కలిగియున్నారు. అక్కడ ఒక లూథరన్ సేవకుడు దానిపై యున్నాడు. అదేమనగా, ఒక విపత్తు ఈ ఇరుగుపొరుగున సంభవించినట్లైతే; ఆ క్రైస్తవ సమాఖ్య ఉద్యమముతో, మనము ఐక్యము కానట్లైతే, అప్పుడు మన సంఘుము ఇక ఎంతమాత్రము సంఘుము కాదు, మరియు వారు దానిని ఒక గిడ్డంగిగా వాడుకొంటారు. ఖచ్చితమైన సత్యము; లేక సహోదరులలో ఒకరు చనిపోవుచుండగా గాని, లేక ఏదైనా దెబ్బతిన్నప్పుడు గాని, నీవు ఆత్మ సంబంధమైన దీవెనలకు వారికి పరిచర్య చేసినప్పుడు దానిని బట్టి మనము కాల్చివేయబడగలము. ఏదైనా వారికి పరిచర్య చేసినందుకు, పది సంవత్సరములు జైలు శిక్ష నీకు వేయబడుతుంది, కారణము మనము వారి ఐక్యక్రైస్తవ సంఘుము ఉద్యమములో సభ్యులము కాదు. నీవు మృగపు ముద్రను చూచుట లేదా? చూడండి? చూడండి?

58 ఇప్పుడు, ఐక్యమయ్యే కాలము వచ్చుటను మనము చూస్తాము. చూడండి? ఇప్పుడు, గమనించండి! అప్పుడు సంఘుము దానికై అది, వర్తమానమునకు వ్యతిరేకముగా ఐక్యమవుతుంది; అప్పుడు అది దానిని చేసినపుడు, మరలా సంఘుమును నాశనము చేయుటకు దేశములు కమ్యూనిజంతో ఐక్యమగుచున్నవి; ఖచ్చితముగా, మొదటి స్థానములో అది చేసినట్లుగానే. చూడండి? అది తిన్నగా తిరిగి వెనుకకు దానికై అది పునరావృతమవుతుంది.

59 ఇశ్రాయేలు మొదటగా వర్తమానమును త్రోసివేసింది. మరియు వారు వర్తమానమును త్రోసివేసినపుడు, అప్పుడు సైన్యము, దేశీయశక్తి దానికై అది ఏకమై (ఇతర దేశములు), లోనికి వచ్చి, సంఘుమును నాశనము చేసినవి. మరియు ఈ దినమున, ప్రభువైన యేసు వర్తమానమును తిరస్కరించినపుడు, వారు దానిని త్రోసివేశారు. మరియు ఇప్పుడు, సమయము వచ్చియున్నది, అక్కడ కమ్యూనిజం, సంఘుమునకు వ్యతిరేకముగా, ప్రపంచమును ఐక్యము చేయుచున్నది. చూడండి, అది ఆ విధానములో యుండవలసి యున్నది. ఇప్పుడు, దానిని చెప్పుట కష్టము.

60 యూదులు దానిని నమ్ముట కఠినముగా వుంది, వారన్నారు, "ఇప్పుడు రండి, సోదరులారా, దేవుడు మనతో యున్నాడని మనము చూస్తాము, కాబట్టి మనము ఆలయములోనికి వెళదాము. ఇప్పుడు మనము ప్రార్థన చేద్దాము, మరియు పలానా-పలానా పరిశుద్ధ తండ్రి, పలానా-పలానా పరిశుద్ధ తండ్రి మనలను ప్రార్థనలో నడిపిస్తాడు. తలుపును మూయండి!" టైటస్ తన స్థానమును తీసుకొని, తిన్నగా అక్కడ ఒక సంవత్సరము లేక ఎక్కువ యున్నాడు. చూడండి, తిన్నగా వారిని కావలికాసి, హీనపరిచాడు. వారిలో ఒక్కరు కూడా పట్టణము దాటి బయటకు వెళ్ళలేకపోయారు; వారు ఆకలితో చనిపోయారు. అతడు

లోనికి వెళ్ళినపుడు, గోడలను చీల్చివేసి, పడగొట్టాడు, వారి రక్తము నదులవలె ప్రవహించింది, లోపలయున్న సమస్తమును అతడు వధించివేశాడు.

61 ఇప్పుడు, ప్రభువు యొక్క దూత, పాత నిబంధనలో దానిని గూర్చి ప్రవచించాడు, మరియు అది సంభవిస్తుందని చెప్పాడు. ఆ సేవకులు, మతనాయకులుగా యుండవలసిన వారు, ఆ పనికి నియమించబడిన వారై, ప్రజలకు వాటిని గూర్చి తప్పక చెప్పవలసియున్నారు; దానికి బదులుగా, యేసు వారి మధ్య నిలబడినపుడు కనీసము వారు ఆయనను గుర్తించలేదు; దానిని ఒక రకమైన కుందేలు కాలుగా చేశారు, “మాకు ఒక ట్రిక్కు చెయ్యి, అది ఎలా జరుగుద్దో, మమ్మును చూడనియ్యి! మాకు ఒక సూచనను చూపించు.” చూడండి?

ఆయన అన్నాడు, “నేను...” ఎందుకు, ఆయన ఎన్నో కార్యాలు చేశాడు, ఇంకనూ వారు దానిని చూడలేకపోయారు. చూడండి? వారు ఆయనను త్రోసివేసినపుడు...ఆ దినము యొక్క వర్తమానము, వారు ఆ దినము యొక్క వర్తమానమును త్రోసివేశారు.

62 ఆ దినము యొక్క సూచనను చూచుటలో వారు తప్పిపోయారు. బైబిలు యొక్క ప్రవచనము వారి ముందు ప్రత్యక్షము కావటం, వారన్నారు, “మనము ఇప్పుడు లోపలకు వెళదాము!” వారు పరిశుద్ధులు. కనీసము నీవు వారి జీవితము మీద, వ్రేలు ఎత్తి చూపలేవు. ఒక యాజకుడిగా యుండి, వారు ఆలాగున యుండలేరు. ఏ చిన్న తప్పు కనబడినా, ఒక యాజకుడు రాళ్ళతో చంపబడతాడు. కాబట్టి వారు శుద్ధమైన, పవిత్రమైన జీవితమును జీవించవలసియున్నారు. అతడు ఆలాగున జీవించనట్లైతే, దేనిని బట్టియైనను వారు రాళ్ళతో కొట్టి చంపబడతారు. ఇప్పుడు వారు ప్రజల దృష్టిలో గొప్ప మనుషులు, మరియు ప్రజల దృష్టిలో పరిశుద్ధులు, అయినను వారు లోనికి వెళ్ళి, ఇలా అన్నారు, “ఇప్పుడు మనము చేయగలము...దేవుడు మనతో యున్నాడు, యుగములన్నిటి గుండా దేవుడు మనతో యుండియున్నాడు. మనము ఆయన పరిశుద్ధ మందిరములోనికి వెళదాము.” అది దేవుని యొక్క పరిశుద్ధ మందిరము! కాని, మీరు చూడండి, ఆయన ఆలయములో నుండి త్రోసివేయబడ్డాడు. చూడండి? “మనమందరము ప్రభువు యొక్క గృహములోనికి వెళదాము. హెబ్రీయులైన మీ అందరికి తెలుసు, మనము ఎన్నుకొనబడిన వంశము, మనము ఇక్కడ యున్నాము. దేవుడు మన దేవుడు; అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల దేవుడు. ఆయన మనతో యున్నాడు. (ఇది వరకు జరిగినట్లుగా), ఆ సున్నతి లేని ఫిలిష్తీయుల నుండి విడిపించినట్లుగా, ఈ రోమా, గ్రీకువారి నుండి ఆయన మనలను విడిపిస్తాడు. ఆయన మనలను దాని నుండి విడిపిస్తాడు. మనము ప్రభువు యొక్క గృహము లోనికి వెళదాము!”

63 అది మంచిగా ధ్వనిస్తుంది; కాని వారు ఏమి చేసియున్నారు? ఒక తక్కువ వాని రూపములో, గలలీయ వడ్రంగి వాడుగా, ఇంటి నిర్మాణకుడు అక్కడ యున్నాడు, వారు ఆయనను త్రోసివేశారు; ఆ ఘడియ యొక్క వర్తమానికుడిగా, కాలువగా, దేవుడు ఆయనను సత్యమని ఋజువు చేశాడు. వారు దానిని త్రోసివేశారు. కాబట్టి వారి ప్రార్థనలన్నీ, వారి యథార్థత అంతా, వారి బలి అర్పణలన్నియు, దేవునికి అర్థరహితమైనవి. వారు దానిని జరిగించారు! దానిని నాశనము చేయుటకు, దేవుడు ఈ గొప్ప సైన్యమును ఐక్యము కానిచ్చాడు.

64 ఈ రోజున మనము చూస్తున్నట్లుగా, సంఘములు, సంఘశాఖల ద్వారా, మరియు తదితరమైన వాటి ద్వారా, దేవుని యొక్క వాక్యమును త్రోసివేయుచున్నారు. ఈ కార్యములను గూర్చి, నీవు వారికి చెప్పుట వారికి ఇష్టము లేదు, సైన్సు చిత్రముల ద్వారా సమస్తమును ఋజువు చేయగలదు, ఇంకనూ వారు దానితో చేయునది ఏమీలేదు. ఖచ్చితముగా, టైటస్ చేసినట్లుగా, కమ్యూనిజం దానిని నాశనము చేయుటకు రూపుదిద్దుకొనుచున్నది, మరియు వారు దానిని చేస్తారని బైబిలు చెప్పింది. ఖచ్చితముగా!

65 ఇప్పుడు, మనము ఎక్కడ జీవిస్తున్నామో మీరు చూడండి? ఐక్యమగుచున్న కాలము. ఈ కార్యములు ఐక్యమగుట, మనము చూస్తున్నప్పుడు, ఓ; ఎందుకు, ఆ కార్యములు చూచుటకు మనము తప్పిపోతాము! ఆయన ఏమి చేస్తానన్నాడో, దానిని ఎక్కడ ఆయన వాగ్దానము చేసియున్నాడో, లేఖనములో మీరు చూడగలరు. ఇప్పుడు, అది నెరవేరుటను మనము చూస్తాము. ఆయన ఏమి చేస్తానని వాగ్దానము చేశాడో, సంఘములో మనము చూస్తాము; అది నెరవేరుటను మనము చూస్తాము. దేశములు ఏకముగా ఐక్యమగుటను మనము చూస్తాము. వాదములు ఏకముగా ఐక్యమగుటను మనము చూస్తాము. సంఘములు ఏకముగా ఐక్యమగుటను మనము చూస్తాము. ఇది ఐక్యమగుచున్న కాలము. ఇది ఐక్యమగుచున్న ఘడియయైయున్నది. ఇది ఈ యుగము యొక్క ఆత్మ, "మనము తప్పక ఐక్యము కావలసియున్నది." నీవు మాట్లాడుచున్న ప్రతీది సమస్తము తప్పక సంస్థగా మారవలసియున్నది; లేనిచో ప్రభుత్వము సహితము దానిని స్వీకరించదు.

66 నీకు తెలుసా, ఒక పౌరుడిగా...అమెరికా సంయుక్త రాష్ట్రముల పౌరుడిగా, మీరు నాకు అయిదు డాలర్లను ఇచ్చినా, నేను సాహసించి దాని మీద సంతకము చేయలేను. చూడండి? చూడండి, నేను దానిని చేయలేను. చూడండి, ఇది ఒక ఐక్యమయ్యే కాలము. అది అంతయూ, ఒక రకమైన సమాఖ్య గుండా వెళ్ళాలి, మరియు ఆ సమాఖ్యయే, అదియే మృగపు ముద్రను తెస్తుంది. చూడండి? ఇది ఒక ఐక్యమయ్యే కాలము, అది తిన్నగా పైకి దానిలోనికి పనిచేయుచున్నది. నీవు దాని వైపు చూసినా, నీ తేటయైన నేత్రములతో, నీవు దానిని చూడలేవు. ఇది ఒక ఐక్యమయ్యే కాలమై యున్నది, అక్కడ సమస్తము ఏకముగా ఐక్యమగుచున్నది.

67 వారి మెస్సీయాయైన యేసుకు వ్యతిరేకముగా యూదులు తమ్మును ఐక్యపర్చుకొన్నారు. అందుచేత, ఏమి సంభవించిందో మనము చూస్తాము. మనము ఇప్పుడు అదే కార్యమును చూస్తున్నాము, వర్తమానము, మరియు వాక్యమును నాశనము చేయుటకు, సంఘము ప్రపంచ సంఘముల సమాఖ్య ద్వారా ఐక్యమైనపుడు, సంఘమును నాశనము చేయుటకు, కమ్యూనిజం ఐక్యమవుతుంది. వారు దానిని వదిలించుకొనుటకు ప్రయత్నము చేయుచున్నారు. వారు దానిని చేయగలిగే ఒకే కార్యము ఏమనగా, ఒక కౌన్సిల్‌గా వారు ఒక గీత గీసుకొనుటయే, కారణము వారు వేరైపోయారు; ఇక్కడయున్న చిన్న గుంపు, మెథడిస్టులు, బాప్టిస్టులు, లూథరన్‌లు, ప్రెస్బిటేరియన్లు, క్రీస్తు సంఘము, మరియు తదితరములైన వారున్నారు. వారు ఏమియు చేయలేరు, 'కారణమేమనగా, ఇది, దీనికి వ్యతిరేకముగా, దానికి ఇది వ్యతిరేకముగా, సిద్ధాంతపరముగా, తూర్పునకు మరియు పడమరకు ఎంత దూరమున్నదో, వారి సిద్ధాంతముతో

అంత దూరమున్నది. చూడండి, వారు దానిని చేయలేరు. కాని ఒక్కసారి, ఒక పెద్ద శిరస్సు క్రింద, ఏకముగా, వారు దానిని పొందారు. అలాగైతే వారు దానిని పొందారు.

68 ఆ విధానములోనే కాథలిక్ వారు, రోమన్ కాథలిక్ వారు ఐక్యమగుచున్నారు, కారణము వారు ఒక ఐక్యతలో యున్నారు...అధిక సంఖ్యాకులు రోమన్ కాథలిక్కులే; గ్రీకు మరియు ఇతర కాథలిక్కులు, రోమన్ కాథలిక్ వారంత ఎక్కువ కాదు. ఇప్పుడు వారు ఏకముగా ఐక్యమగుచున్నారు, ఆ కారణమును బట్టియే వారు ఏకముగా నిలబడ్డారు. ఏది సంభవించినప్పటికీ లెక్కకాదు, పోపు సమస్తమునకు శిరస్సై యున్నాడు. చూడండి? మరియు ఎవరు ఏమి చెప్పినప్పటికీ లెక్క కాదు, "అతడే అమోఘమైనవాడు; అతడు దేవునికి మారుగా యున్నాడు, అంత మట్టుకే; అతడు దేవుని తరువాతవాడు; పాతాళము, పరలోకము, మరియు శుద్ధిచేయు స్థలమని పిలవబడు పర్గెటరీపై అతడు అధికార పరిధిని కలిగియున్నాడు." చూడండి? కాబట్టి అక్కడ ఆ విషయములో ఏదీ జరిగించబడదు; అతడు ఏమి చెప్పినా, అదే వెళుతుంది.

69 ప్రొటస్టెంటు వారు కూడా, ఆ విధముగా తమకై తాము ఒక శిరస్సును తయారు చేసుకొనుచున్నారు, అదే కార్యము. ఆ మృగమునకు ఒక ప్రతిమ చేయబడుతుందని, బైబిలు చెప్పుట లేదా? ప్రతిమ అనగా ఏమిటి? ఏదో దాని వంటిది, దానివలె అది తయారు చేయబడింది. అది అక్కడే యున్నది, అదే సంగతి. అది ఏమిటి? వారు ఏకముగా తమ్మును తాము, ఐక్యము చేసుకొనుచున్నారు, ఇది ఈ యుగము యొక్క ఆత్మయై యున్నది, ఐక్యము చేయబడుట.

70 వర్తమానము నాశనము చేయుటకు ప్రయత్నించుటకు, ఇప్పుడు వారు ఏకముగా ఐక్యమగుచున్నారు. వారు ఎలా దానిని నాశనము చేయగలరు? దేవుని యొక్క వాక్యమును వారు ఎలా నాశనము చేయగలరు? దేవుని యొక్క వాక్యమును ప్రభావము లేనిదిగా చేయుట ద్వారా, ఆ వెనుక ఆరంభములో మానవ పద్ధతులను తీసుకొని, వాక్యమును ప్రభావము లేనిదిగా, చేసినట్లుగా చేయుచున్నారు. చూడండి, వారు చెప్తారు, "ఓ, అది...నిజముగా, అన్నింటి తరువాత,..." ఈ నాస్తికురాలైన స్త్రీ ప్రయత్నము చేస్తున్నట్లుగా...ఇప్పుడు ఆమె పేరును నేను మర్చిపోయాను, నేను పిలువ గలిగినట్లైతే. ఆమె...నేను చాలామందిని గూర్చి తలంచుచున్నాను.

71 ఈమె శ్రీమతి. నేషన్స్, మొన్నటి దినమున; మరొకరు ఆలాగున చేస్తే బాగుంటాదని నేను కోరతాను. ఆమె ఆ సారాయి దుకాణములోనికి వెళ్ళి, ఆ విస్కీ సీసాలను బ్రద్దలు గొట్టి, అక్కడయున్న ఆ గురుతులను విసిరి వేసింది. ఎందుకు ఈ దినమున కొందరు స్త్రీలు ఆ విధముగా లేచి, ఆ దిగంబర చిత్రములను, ఆ స్త్రీ సంబంధమైన ప్రకటలను, ఎందుకు చించివేయరు? అది, ఇక ఎంతమాత్రము వారికి లేదు.

72 ఈ నాస్తికురాలైన స్త్రీ, ఇలా చెప్పింది, "పాఠశాలలో బహిరంగముగా బైబిలు చదువుట, చట్ట వ్యతిరేకమైనది," అలాటి కార్యములు.

73 వాళ్ళు ఇప్పుడు చెప్పుటకు ప్రయత్నించుచున్నది, వాళ్ళు తిరిగి గ్రహించియున్నది ఏమనగా, వారి గొప్ప లేఖన పండితులు, అన్నదేమనగా,

"బైబిలులో ఎక్కువ ప్రవచన భాగము, పరిపూర్ణముగా తప్పు, మరియు అది ఎన్నడూ నేరవేరలేదన్నారు." మీరు దానిని విన్నారా, చదివారా. వాళ్ళు సమస్తమునూ చెప్పుటకు ప్రయత్నము చేస్తున్నారు; మీరు చూడండి, వాక్యము యొక్క ప్రభావమును వారు చంపుటకు ప్రయత్నము చేయుచున్నారు. మనుషులు కలిగియున్న ఏదో ఆచారాన్ని వారు ప్రత్యామ్నాయముగా తీసుకొని, వారి దృష్టిలో వాక్యము కంటే బాగుగా కనబడుచున్న, వారి యొక్క ఆచారముతో, వాక్యమును వారు నాశనము చేస్తారు. ఆ విధముగానే, శాఖా సంబంధమైన రాజకీయములు ద్వారా, వారు దేవుని వాక్యమును నాశనము చేయుటకు ప్రయత్నము చేయుచున్నారు.

74 ఇప్పుడు, ప్రతి సంఘము తన సొంత రాజకీయములను కలిగియున్నది. క్రీస్తు సంఘము వారు, క్రైస్తవ సంఘముల వారు, బాప్టిస్టులు, మెథడిస్టులు, ప్రెస్బిటేరియన్లు; వారందరూ వారి యొక్క భిన్నమైన రాజకీయములను కలిగియున్నారు. వారు దానికి దూరముగా వెళ్ళి పోవుచున్నారు, కారణమేమనగా వారు వేరైపోయారు. చూడండి, అది ఇది వరకు జరిగియుండలేదు, వారు ఇప్పుడు తప్పక దానిని చేయవలసి యున్నది. చూడండి, ఇది ఐక్యమగుచున్న కాలము, ఇప్పుడు వారు అంతా ఏకముగా చేసి, కొలనులో నీళ్ళవలె, దేనితో బయటకు రాగలరో దానికొరకు చూస్తున్నారు. అయ్యో, అది గుఱ్ఱము యొక్క మాంసముతో రొట్టె వండుచున్నట్లుగా, చెత్త కుండీలో నుండి వండుచున్నట్లుగా యున్నది, వారికి ఏమేమి యున్నాయో వాటిని కలిపి; వాటిని చింపిరి గుడ్డతో కలిపి, కుళ్ళిపోయిన బంగాళా దుంపలను వాటితో ఏకముగా వేసి, నీవు దేనితో బయటకు వస్తావో చూడు. నిశ్చయముగా దానిలో ఏదియు నాకవసరము లేదు. లేదండి! ఆ విధముగానే వాళ్ళు చేస్తున్నారు. చూడండి, యేసు ఒక కట్టు కథ అని నమ్మే సంఘము వారిని, యేసు ఒక కట్టు కథ అని నమ్మే సంఘము వారిని; ఆయన కేవలము ఒక ప్రవక్త అని నమ్మే ప్రజలను వారు తీసుకొనుచున్నారు.

75 "అద్భుతములు జరుగు దినములు గతించిపోయినవి," అని ఒకరు చెపుతారు.

76 "పలానిది అక్కడ తప్పక యుండాలని," చెప్పేది కొందరు.

77 ఏకముగా ఇవన్నియూ; బైబిలు చెప్పింది, "సమ్మతించకుండా ఇద్దరు కూడి ఎలా నడుస్తారు?" చూడండి? ఆ విధమైన ఐక్యతను వారు కలిగియున్నారు. దాని మీద ఎవరో గొప్ప పరిశుద్ధ తండ్రిని యుంచుట, అక్కడే నీవు మృగమునకు ప్రతిమను చేస్తావు, ఖచ్చితముగా బైబిలు చెప్పినట్లుగా. ఇప్పుడు దానికి శిరస్సుగా, వారు లూథరన్ సేవకుని కలిగియున్నారు. బాగున్నది, ఇది ఐక్యమయ్యే కాలము. ఇప్పుడు అదే కార్యము, కమ్యూనిజం మరియు అందరు ఏకముగా ఐక్యమగుచున్నారు; ప్రపంచములో, సంఘములో, ఏకముగా ఐక్యమగుచున్నారు.

78 ప్రకృతిని గమనించండి. ఓ, అయ్యో! ప్రకృతి, మీరు ప్రకృతిని గమనించినట్లైతే, అది దానినే చేస్తుంది. ప్రకృతి సూచనల యొక్క దేవుని కాలెండర్ యైయున్నది. నీకు అది తెలుసా? ప్రకృతిని గమనించమని యేసు వారికి చెప్పాడు. సముద్ర తరంగముల ఘోష, మరియు భిన్నమైన సంగతులు, అనేక స్థలములలో నానా విధమైన భూకంపములు, దేశముల మధ్య వివాదములు, ఆకాశములో

సూచనలు, భూమిమీద సూచనలు, ప్రతి చోట వచ్చుచున్న కాలము యొక్క సూచనలు.

79 మేఘములను గమనించండి. మేఘములు ఒక వర్షపు తుఫానును తెచ్చుటకు ముందు, అది ఎలా జరుగుతుందో నీకు తెలుసా? అనేకమైన చిన్న చిన్న మేఘములు ఏకమై, ఒక పెద్ద మేఘమును తయారు చేస్తాయి. బాగుంది, దీనిలో చిన్న గాలి వీస్తూయుంటుంది, మరొక దానిలో చిన్న గాలి వీస్తూ యుంటుంది, అవన్నీ కలిసి ఏకమై, అప్పుడు అది హరికేన్ వంటి ప్రచండ తుఫానుగా మారుతుంది. చూడండి? అవి తుఫానును తెచ్చుటకు ముందు, అవి ఐక్యమవుతాయి; ఐక్యము కావలసియున్నది.

80 వాటి దేశమును విడవక ముందు, బాతులను గమనించండి, అవి ఐక్యముగా కూడుకొంటాయి. చూడండి? అవి ఏకముగా ఐక్యమవుతాయి. అవన్నియు ఏకమై, ఈ కొలనులో నుండి, ఆ కొలనులోనికి ఎగిరిపోవుటను మీరు చూడగలరు. ఎగిరిపోవుట కొరకు, అవి ఐక్యమగుచున్నాయి. చూడండి, అది దేవుడు సృజించిన వాటి స్వభావమైయున్నది, ప్రకృతి దేవుని యొక్క ప్రణాళిక ద్వారా పనిచేస్తుంది. అది ఒక నియమమైయున్నది, వ్రాయబడని దేవుని నియమము, ఆ ప్రకృతి ఆయన నియమము ప్రకారము పనిచేస్తుంది.

81 ఒక సమాధి కార్యక్రమము నొద్ద మాట్లాడునట్లుగా, ఆ సారము, చెట్టు వేరులోని, సమాధిలోనికి వెళ్ళిపోతుంది, వసంత కాలములో, పునరుత్థానము వచ్చువరకు అది అక్కడ ఉంచబడుతుంది, అది దేవుని యొక్క నియమమైయున్నది. అక్కడ ఏ జ్ఞానము, ఆ సారము క్రిందికి వెళ్ళిపోవునట్లు చేయలేదు; నీవు దానిని బయటకు పిండలేవు, దానిని ఖాళీగా చేయలేవు. దానిని దేవుడు చేసే దానికంటే, నీవు ఏ మంచి విధానములో నీవు దానిని చేయలేవు. దేవుడు పరిపూర్ణమైన మార్గమును కలిగియున్నాడు, కాబట్టి ఆకులు రాలిపోయినపుడు, అప్పుడు ఆయన ఆ చెట్టు సారమును, క్రిందకు సమాధిలోనికి పంపి, దానిని అక్కడ దాస్తాడు. యోబు చెప్పినట్లుగా, "నీ ఉగ్రత తీరు వరకు నన్ను సమాధిలో దాయుము." చూడండి? మంచుకు ముందు, అది క్రిందికి వెళ్ళిపోతుంది, కారణమేమనగా అది ప్రకృతి యొక్క చట్టమైయున్నది. ఇప్పుడు ఆకులు రాలిపోవుటకు ఆరంభమగుటను చూడండి. ఎందుచేత? అది ప్రకృతి యొక్క చట్టమైయున్నది.

82 బాతులన్నీ, వాటిలో ప్రతి ఒక్కటి, ఏకమై, ఒక నాయకుడు చుట్టూ గుమికూడతాయి. అక్కడ అది ఎలా దానిని తెలుసుకొంటాయో, నాకు తెలియదు, అవి దానిని ఎలా చేస్తాయో, కాని ఆ నాయకుడైన చిన్న నాయకుడైన బాతును, అవి గుర్తిస్తాయి. ఆ చిన్న దాని చుట్టూ, ఏకమై అవన్నీ గుమికూడతాయి, మరియు తిన్నగా ఆకాశము లోనికి ఎగిరిపోతాయి. ఇప్పుడు, ఇదివరకెన్నడూ ఆ కొలనులో యుండలేదు, అయినను అతడు తిన్నగా లూసియానా గాని లేక టెక్సాస్ లోని, వరి పొలములలోనికి గాని వెళ్ళిపోతాడు. చూడండి, అవి ఎగిరిపోవుటకు ముందు, ఆ సంవత్సరము అవి జన్మించియున్న గృహమును విడువక మునుపు అవి ఏకముగా ఐక్యమవుతాయి. ఆమేన్! అక్కడే నీవున్నావు; వారి నాయకుడు చుట్టూ గుమికూడతాయి.

83 మనిషితో వచ్చిన చిక్కు ఏమనగా, అతని నాయకుని అతడు ఎరుగడు. అవునండి. వాళ్లు ఏదో సంఘశాఖ చుట్టూ, ఒక బిషప్పు లేక ఒక మనిషి చుట్టూ ప్రోగవుతారు, కాని వారు నాయకుడైన పరిశుద్ధాత్మ చుట్టూ, వాక్యము చుట్టూ వారు ప్రోగవరు. చూడండి? వారంటారు, "ఓ, బాగుంది, నేను కొంచెము వెర్రివాడనవుతానని నాకు భయముగా యుంది; నేను తప్పుటడుగు వేస్తానని భయముగా వుంది." ఓఓఓ, అక్కడే నీవున్నావు! ఒక వేళ ఆ బాతు, "అతడు తన ఈకెలను ఉంచే విధానము నాకు నచ్చదు, నేను అతనిని వెంబడిస్తానని నేను అనుకోను అని అంటే." అప్పుడు నీవు మంచుతో గడ్డ కట్టునంతగా చనిపోతావు. ఆ వెళ్ళుచున్న ఎగిరిపోవుటలో నీవు వెళ్ళకపోతే, నీవు పైన పట్టబడతావు. అవి దానికై అవి ఏకముగా ఐక్యమవుతాయి, మరియు ప్రకృతి దానిని చేస్తుంది.

84 బాతులు ఏకముగా తమ్మును తాము ఐక్యపర్చుకొని, వారి నాయకుని చుట్టూ గుమికూడతాయి; అవి అదే పనిని చేస్తాయి.

85 నీవు ఎన్నడైనా తేనెటీగలు దట్టముగా కూడి ఒకే చోట చేరుటను చూశావా? తేనెటీగలు అవి దట్టముగా కూడుకొనకముందు, తిన్నగా వాటి రాణి చుట్టూ చేరతాయి. అది నిజము. ఆమె ఎటు వెళుతుందో, అవియు ఆలాగునే దూరము వెళతాయి. అవును! అవి ఏమి చేస్తాయి? అవి దట్టముగా కూడుకొనకమునుపు ఐక్యమవుతాయి. ఖచ్చితముగా; ప్రతి ప్రకృతి!

86 వసంత కాలము ముగిసిపోక మునుపు, చేపలు ఏకముగా అవి ఐక్యమవుతాయి. సముద్రములో నీవు కనుగొనవచ్చు; ఆ పెద్ద..."మేను" చేపలు సాల్మన్ చేపలు. అవి పైకి వచ్చినపుడు, ఆ పరుగు లోనికి రాక ముందు, చుట్టూ చుట్టూ నుండి, వేలకొలదిగా, వేలకొలదిసార్లు, లక్షల కొలది చేపలు, ఉప్పునీటి నుండి, అక్కడ పైకి వస్తాయి, కాని నిజానికి అవి మంచి నీళ్ళలో యుండే చేపలు. ఇప్పుడు అవి తిన్నగా గ్రుడ్లు పెట్టు ఋతువులో, గ్రుడ్లు పెట్టుటకు, మంచి నీళ్ళలోనికి వస్తాయి. ప్రతి నాలుగు సంవత్సరములకు, అవి అక్కడకు వెళ్ళి గ్రుడ్లు పెడతాయి, మరియు గ్రుడ్లు పెట్టిన వెంటనే అవి చనిపోతాయి. అక్కడకు వెళ్ళి అవి చనిపోబోవుచున్నవని వాటికి తెలుసు, నీవు అక్కడకు వెళ్ళకుండా వాటిని ఆపలేవు. అవి నిచ్చెనల మీదుగా ఎగిరే చేపలు, అవి అక్కడకు మరణించుటకు వెళ్ళబోవుచున్నవని వాటికి తెలుసు. కానీ ప్రకృతి యొక్క నియమము వాటిని ఆ రీతిగా చేస్తుంది, అక్కడకు వెళ్ళి ఆ రంధ్రములో గ్రుడ్లు పెట్టి అవి చనిపోబోచున్నవని వాటికి తెలుసు. మరలా ఆ చిన్న యౌవ్వన చేపలు, ఏదో వాటిని ఐక్యము చేస్తుంది, తిరిగి అవి సముద్రములోనికి వెళ్ళిపోతాయి. అది ఐక్యమగుట! అది ఒక నియమము. నీవు దేవుని చట్టమును ఓడించలేవు.

87 దేశములు బ్రద్దలగుచున్నవి, మనము చూస్తున్న సమయములో వారు తప్పక దీనిని చేయవలసియున్నది. మనము ప్రకృతి అల్లకల్లోలము ప్రక్రియలో యున్నాము. దేశములు వారి స్నేహమును విచ్ఛిన్నము చేసుకొనుచున్నవి. ప్రతి సంవత్సరము, *ఈ* దేశము కమ్యూనిజం లోనికి ఖ్రింగివేయబడుటను చూస్తాము; ఇది కమ్యూనిజం లోనికి ఖ్రింగివేయబడుచున్నది. తిన్నగా మన సొంత దేశములో, ఇక్కడే అది కమ్యూనిజంతో తేనెపట్టుగా మారుతుంది, మరియు అది దానిని స్వాధీనము చేసుకొంటుంది! చూడండి, అది దానిని చేస్తుంది, దానిని ఆపే ఏ మార్గమును లేదు. ఎందుచేత? అదే కారణమును

బట్టి, టైటస్‌ను మీరు ఆపలేకపోయారు. ప్రజలు దేవునిని, ఆయన వాక్యమును త్రోసివేశారు. అవునండి, కాబట్టి వారు దానిని చేయబోవుచున్నారు, అది తిన్నగా ప్రక్రియలో యుండుటను మనము చూస్తాము.

88 నేను, సాధారణముగా, కొన్ని గంటలు తీసుకోవాలి; ఇప్పటికే నేను ముప్పయి నిముషములు, తిన్నగా తీసుకొన్నాను. చూడండి? అయితే దీనినంతా లోనికి తెచ్చుటకు, నేను కొంచెము నెట్టుచున్నాను. మీరు ఇంటికి వెళ్ళినపుడు చదవండి.

89 గమనించండి, ఇప్పుడే వారు ఐక్యమగుచున్నారు. నీవంటావు, "బ్రెన్‌హాం సోదరుడా, అది నిజమేనా?" వారు హార్‌మెగిద్దోను యుద్ధమునకు వస్తున్నారు; కచ్చితముగా దానినే వారు చేస్తారు. చూడండి? వారు ఇప్పుడే దాని కొరకు ఐక్యమగుచున్నారు. ఆ కారణమును బట్టియే మనము ఐక్యరాజ్య సమితిని, సమస్తమును కలిగియున్నాము. పశ్చిమ ప్రపంచము, తూర్పు ప్రపంచమునకు, కమ్యూనిజమునకు వ్యతిరేకముగా ఐక్యమగుచున్నది, అదంతయూ ఏకముగా, ఐక్యమగుచున్నది. సంఘములు ఏకముగా ఐక్యమగుచున్నవి. సమస్తమూ ఐక్యమగుచున్నట్లుగా కనపడుచున్నది. ఐక్యమగుట, తమ్మును తాము ఏకముగా ఐక్యము చేసుకొనుటను మనము చూస్తాము.

90 ఇంకా, దేశములన్నీ ఐక్యమగుచుండగా, ఈ సూచనలు, దేశీయసూచనలు, అనేక స్థలములలో రకరకములైన భూకంపములు, వివిధమైన ఐక్యమగుటను మనము బయట ప్రపంచములో చూస్తాము; ప్రపంచమును ఏకముగా తెచ్చుట, ప్రజలను ఏకముగా తెచ్చుట, అన్ని సంఘములను, వీటన్నింటిని ఏకముగా తెచ్చుట జరుగుతుంది. మరియు ఈ ఐక్యపర్చబడుట జరుగుచుండగా, అక్కడ మరొక ఐక్యపర్చబడుట జరుగుచున్నది. ఆమేన్! దానిని గూర్చియే నేను ఇప్పుడు చూపబోతున్నాను.

91 దేవుడు తన వధువును ఐక్యము చేస్తున్నాడు. తూర్పు నుండి, పడమర నుండి, ఉత్తరము నుండి, దక్షిణము నుండి ఆమె ఏకముగా వచ్చుచున్నది. అక్కడ ఒక ఐక్యమగుచున్న కాలమున్నది, అది తిన్నగా ఇప్పుడే ముందుకు వెళ్ళుచున్నది. ఆమె దేనికొరకు ఐక్యమగుచున్నది? ఎత్తబడుట కొరకు. ఆమేన్! దేవుడు ఆమెను సిద్ధము చేయుచున్నాడు. అవునండి. ఐక్యమగుట! దేనితో ఆమె ఐక్యమగుచున్నది? వాక్యముతో! "భూమ్యాకాశములు గతించునుగాని, నా మాటలెన్నడూ గతించవు." సంఘుశాఖలేమి చెప్పినప్పటికీ, లేక ఎవరు ఏమి చెప్పినప్పటికీ, లక్ష్యము లేకుండా, ఆమె తన్ను తాను **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**తో ఐక్యమగుచున్నది. ఆమె సిద్ధమగుచున్నది. ఎందుకు? ఆమె వధువై యున్నది. అది నిజము. ఆమె తన పెండ్లికుమారునితో, ఆమెకై ఆమె ఐక్యమగుచున్నది, చూడండి, మరియు పెండ్లికుమారుడు వాక్యమై యున్నాడు. "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద యుండెను, మరియు వాక్యము దేవుడై యుండెను. మరియు ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను."

92 సంఘము, వధువు, వాక్యము ఎంతగా ఒక్కటగుచున్నదనగా, చివరకు వాక్యమే దానికై అది పెండ్లికుమారుని క్రియలను చేయుచున్నది. ఆమేన్! నీవు దానిని చూస్తావా? ఒక ఐక్యమగుట! ఇక ఎంతమాత్రము లేదు, "సంఘములో చేరుటకాదు"; ఇది ఎంత మాత్రమూ కాదు, కాని ప్రతి దానినుండి పారిపోయి,

యేసు క్రీస్తుతో ముడివేయబడండి. చూడండి? ఇది ఐక్యమయ్యే కాలము. దేవుడు, తన వధువును ఒక్కటిగా ఐక్యపర్చుతున్నాడు, దానిని తిరిగి వెనుకకు తెస్తున్నాడు; కచ్చితముగా. ఆయన వాగ్దానపు మాటలతో ఐక్యము చేస్తున్నాడు.

93 రెండవ థెస్సలొనికయులు, రెండవ అధ్యాయము; అది అయిదవ అధ్యాయములో చెపుతుంది, "భూమి యొక్క ధూళిలో నిద్రించుచున్న పరిశుద్ధులు, మేల్కొంటారు. మరియు అప్పుడు వారితో మనము ఐక్యమవుతాము (ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము, నిద్రించిన వారితో ఐక్యమవుతాము), కనీసము పైకి వెళ్ళకముందు మనము ఇక్కడే ఐక్యమవుతాము." 'కారణమేమనగా వధువు ఆమె అక్కడికి వెళ్ళినప్పుడు పరిపూర్ణమగును. వాక్యముతో తమ్మును తాము ఐక్యపర్చుకొన్న సజీవులు, ఇదివరకే వెళ్ళిపోయిన వారు, దానిని చేసియున్నారు; మరియు అందరూ ఏకమై, ఒక గొప్ప ఐక్యతగా, పైకి వెళ్ళక ముందు ఐక్యమవుతారు. ఆమేన్!

94 కమ్యూనిజం లేవాలి, ఆ ఇతరమైనవి లేవాలి, అదిగో సంఘము, తన్ను తాను, దేశములతో, ప్రపంచ సంఘముల సమాఖ్యతో ఐక్యమవ్వాలి; మరియు వధువు దానికై అది దేవుని యొక్క వాక్యము క్రింద ఐక్యమవ్వాలి. దానిని చేయుటకు గాను, పరలోకపు సూచనను మరియు ఆ కార్యమును సంఘమునకు ఋజువు చేయాలి, ఆయన దేశమునకు చేసినట్లుగా. ఆమేన్.

95 దేవుడు, ఐక్యమగుచున్న సమయము! అవునండి. ఓ, అయ్యో! ఇప్పుడు, దానిని గుర్తుంచుకోండి, అక్కడ వాక్యముతో ఐక్యమగుట యున్నది (తిరిగి వెనుకకు ఐక్యమగుట), "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగించబడిన బోధను," తిరిగి తెచ్చుట. తిరిగి తెచ్చుట! అది ఈ దినమున మాత్రమే జరుగును. అది సంభవించగలిగే సమయము ఇప్పుడు మాత్రమే. అది ఎన్నడూ ఎక్కడా దాడి చేయబడలేదు; వారు శాఖాసంబంధమైన త్రాగుబోతుల కోలాహలములోనికి వెళ్ళిపోయారు. కాని ఇప్పుడు, అది త్రాగుబోతుల కోలాహలమునకు చెందినది కాదు, కారణమేమనగా, ఇప్పుడు స్త్రీలు, పురుషులు, ప్రతి జాతి వారు, ప్రతి రంగు వారు, ప్రతి సిద్ధాంతము వారు, సమస్తము క్రీస్తు ద్వారా, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము క్రింద, తిరిగి వాక్యములోనికి ఐక్యమయ్యే సమయమై యున్నది.

96 ఇది సంఘమునకు ఐక్యమగుచున్న కాలము! ఓ అయ్యో! ఈ సంస్థల ద్వారా దూరముగా చెదిరిపోయియున్న ప్రతి మాటతో ఐక్యమవ్వాలి: రోమ్‌లోని, నైసియా మొదలుకొని, వారు మొదటి సంఘమును సంస్థగా మార్చినపుడు, మిగిలిన సంఘములన్నిటిని వారు, లూథర్ సంస్థగాను, వెస్లీ సంస్థగాను మార్చారు. దానిని చేయుటకు, వారు ఒక ఆచారము అలవరచుకొనవలసి యుండెను, తరువాత దేవుడు దేనినైనా పంపినపుడు, వారు దానిని స్వీకరించలేకపోయారు. అందుచేత, ఇప్పటి వరకు అది సాధ్యము కాలేదు. ఈ చివరి దినములలో, దేవుడు వాగ్దానము చేశాడు, అదేమనగా, "తండ్రుల యొక్క విశ్వాసము మరలా వధువునకు పునరుద్ధరించబడుతుంది," అది ఈ మార్గములో యుంటుంది, అది మరి ఏ యితర సమయములో జరగలేదు గాని, ఈ సమయములో జరుగుతుంది. ఆకాశము నుండి ఎలాటి ఒక సూచనయో చూడండి, ఒక అగ్ని స్తంభముగా ప్రభువైన యేసు క్రీస్తు యొక్క సూచక క్రియలు, మరియు అద్భుతములతో, మన మధ్య వ్రేలాడుచున్నది. ఆయన మనతో మాట్లాడుచుండగా, అది ఎన్నడూ

తప్పిపోకుండా, పరిపూర్ణముగా పొల్లుతో సహా నెరవేరుచున్నది. ఆమేన్! అలాగైతే, మనము ఎక్కడ నిలబడియున్నామో చూద్దాము. ఐక్యమగుచున్న కాలము!

97 దేశములు ఐక్యమగుటను మనము చూస్తున్నాము, ప్రపంచము ఐక్యమగుటను మనము చూస్తున్నాము, కమ్యూనిజం ఐక్యమగుటను మనము చూస్తున్నాము, సంఘములు ఐక్యమగుటను మనము చూస్తున్నాము; చివరకు ఆయన మరియు సంఘము, ఒకేలాగున యుండునట్లు, దేవుడు తనకై తాను ఆయన వధువుతో ఐక్యమగుటను మనము చూస్తున్నాము. హల్లెలూయా! అక్కడ యున్న పిరమిడ్ వలె. నిజము! తమ్మును తాము ఏకముగా ఐక్య పర్చుకొనుచున్నారు; దేవుడు ఐక్యమగుచున్నాడు! ఎందుకు? ఇంతకు ముందు ఎన్నడూ, ఆది సంఘ యుగముల నుండి, అగ్ని స్తంభము ఎన్నడూ ప్రజల మధ్య లేదు. ఇంతకు ముందు ఎన్నడూ, ఆది సంఘ యుగముల నుండి, ఈ రోజున మనము చూస్తున్నట్లుగా, ఎన్నడైనా వారు ఈ కార్యములను చూశారా? దేవుడు ఏడు ముద్రలను మనకు పంపి, దాని ద్వారా మనకు ఒక సూచననిచ్చి, మరియు పరలోకము నుండి ఏడుగురు దూతలను పంపియున్నాడు; మరియు పరిశుద్ధాత్మను క్రిందికి తెచ్చుటకు, సంఘ శాఖల ద్వారా చెదర గొట్టబడిన వాక్యమును, మరల తిరిగి తెచ్చి, తిరిగి దేవుని వాక్యములోనికి ముడి వేశాడు.

98 యేసు అన్నాడు, “మీరు నాయందును నా మాటలు మీ యందును నిలిచి యున్న యెడల, మీకు ఏది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును.” వధువును తిరిగి వాక్యముతో ఐక్యపరచుకొనుచున్నాడు, అదే దేవుడై యున్నాడు. సంఘము మరియు వాక్యము, సంఘము మరియు ఆచారము కాదు, సంఘము మరియు వాక్యము; పెండ్లికుమార్తె మరియు వాక్యము ఒక్కటిగా ఐక్యమగుచున్నది. ఓ, అయ్యో! తిరిగి దేనిలోనికి పునరుద్ధరించబడుట? లూథర్ గుంపు ద్వారా చెదరగొట్టబడిన, అసలైన పెంతెకొస్తు తండ్రుల విశ్వాసము. లూథర్ స్వయముగా కాదు; లూథర్ కాదు, వెస్లీ కాదు, ఆ గొప్ప స్థాపకులు కాదు. కాని వారు వెళ్ళిపోయిన తరువాత, లేచిన సంఘము, అప్పుడు వారు దానితో ఒక సంస్థను తయారుచేశారు. వారు సిద్ధాంతములను, తదితరములను అంగీకరించి, వారు దూరముగా వెళ్ళిపోయారు. ఈ రోజున వారి వైపు చూడండి, ఇప్పుడు వారు ప్రపంచ సంఘముల సమాఖ్యలోనికి వచ్చియున్నారు.

99 ఇప్పుడు, మీరు చూడండి, కాని చివరి దినములలో, ఈ కార్యములు సంభవించుటను మీరు చూస్తారు, ఇదివరకు ఎన్నడూ అవి సంభవించలేదు. చూడండి, అది దేవుని సూచన, ఈ ఐక్యమగుట అంతయూ కాలము యొక్క సూచన. ఇప్పుడు, మనము జాగ్రత్తగా చూడాలి, నిజమైన నిశ్చయతతో దానిని మనము గ్రహించాలి. నిజమైన వాక్యమును, సంస్థలను బట్టి విడిచిపెట్టుట; వాక్యమును తీసుకొనుటకు బదులుగా, వివిధమైన మనుషుల అభిప్రాయములను, సిద్ధాంతములను అంగీకరించుట.

100 ప్రకటన 10 చెప్పింది, “ఏడవ దూత వర్తమానము.” ఇప్పుడు గుర్తుంచుకోండి, అది తిన్నగా ఏడు బూరలనొద్ద, ఏడుగురు దూతలు, ఏడు బూరలను ఊదుతారు. అదే మనకు రాబోవుచున్న తరువాత అంశము. అయితే గుర్తుంచుకోండి, అది ఎంతో విశేషముగా చెప్పబడింది, “ఆ దూత యొక్క- - -,” ఏడవ దూత యొక్క బూర కాదు గాని, “ఏడవ దూత యొక్క వర్తమానము.” చూడండి, బూర ఊదే దూత

కాదు, వర్తమానం చెప్పే దూత! చూడండి, దూత మాత్రమే బూర ఊదినది, ఆ యొక్క ఏడవ దూత, బూర ఊదే దూత. కాని ఇది చెప్పుచున్నది, "ఆ ఏడవ దూత, పలుకు దినములలో," చూడండి, అతని వర్తమానము పూర్తియైనపుడు. చూడండి, అది సంఘకాలపు వర్తమానము. ఈ సమయములో, వర్తమానము, బూర కాదు, మరియు "దేవుని మర్మము (వాక్యములో వ్రాయబడింది) తప్పక ముగించబడాలి."

101 ఎలాటి దినమున మనము జీవించుచున్నామో చూడండి! ఆ ముద్రలపై చూడండి, ఎలా చెదరగొట్టబడిన వాక్యమును లాగియున్నదో, లూథర్, ఆ మిగిలిన సంస్కర్తలందరూ, దేనిని విడిచి ముందుకు వెళ్ళారో; అవి ఎక్కడ యుండాలో, తిన్నగా వెనుకకు వచ్చి, బైబిలులో చూపబడింది; ప్రతి మనిషి ఎలా తన స్థానానికి తిన్నగా వెళ్ళిపోతాడో, అతడు ఏమి చేస్తాడో, మరియు సంఘమునకు ఏమి సంభవిస్తుందో; అతడు ఏమి చేస్తాడో, మరియు సంఘమునకు ఏమి సంభవిస్తుందో; అతడు విడిచిపెట్టిన ఈ విషయములన్నీ. అప్పుడు, చివరి దినమున, దానిని గూర్చి మనకు ఏమియు తెలియనప్పుడు, ఒక నిర్ణీతమైన కార్యము సంభవించబోవుటను, ముందుగానే చెప్పాడు; వార్తా పత్రికలు సహితము, ఈ విషయములను ప్రచురించినవి, ఆయన తిన్నగా దిగివచ్చి, దానిని బయలుపరచి, మర్మములన్నిటిని ఏకముగా ముడివేస్తున్నాడు. ఆమేన్! సోదరుడా, అది నాకు గంభీరమైనది! అది, నాకైతే, వాక్యమును వరుస కడుతుంది. ఆమేన్! ప్రజలు ఏమి చెప్పినా, ఏమి తలంచినా, నాకైతే అది సత్యమైయున్నది, అది నిజము.

102 బబులోను నుండి వస్తున్న జ్ఞానులవలె, "యూదుల రాజుగా పుట్టిన వాడెక్కడ? ఆయన తిన్నగా, ఇప్పుడే భూమిమీద యున్నాడు. మేము తప్పక ఆయనను కనుగొనాలి" అని వారు అరిచారు. అది సత్యము. ఆయన రాకడ ఎంతో సమీపమైయున్నది, "ఇదిగో, పెండ్లికుమారుడు వస్తున్నాడు! అని నేను చెప్పగలను. అర్ధ రాత్రి కేకను నేను వింటాను!" ఆమేన్! మనము తిన్నగా అంత్య కాలములో యున్నాము. ఓ, అయ్యో, మనము ఆ ఘడియలోనే జీవిస్తున్నాము. గమనించండి, చూడండి?

103 ఎలాటి దినము! ఎలాటి సమయములో మనము జీవిస్తున్నాము, ఈ దేవుని యొక్క గొప్ప మర్మము ముగించబడింది; దైవత్వమును లోనికి తెస్తూ, అది ఏమైయున్నదో చూపిస్తూ; ఎలా ఈ చిన్న చిన్న వాదములు, ఆయనను *ఈలాగున, ఆలాగున* చేసినవో, ఎవరో ఆయనను *ఆ రీతిగా* చేయుట. కాని ప్రభువు యొక్క దూత క్రిందికి దిగివచ్చి, ఈ వాదములన్నిటిని పైకి తెచ్చి, దానిలో నుండి సత్యమును బయటకు లాగి, మనకు హాజరు పర్చింది. మరియు అది ఉండవలసినంత పరిపూర్ణముగా, అది అక్కడ యున్నది, మరే ఇతర మార్గములో నీవు వెళ్ళలేవు. అది అక్కడే యున్నది, ఆయన అదేయైయున్నాడు. చూడండి, సర్ప సంతానము, ఈ భిన్నమైన సంగతులన్నియూ, ఎంతో మర్మయుక్తముగా ప్రజల మధ్య యున్నవి. చూడండి? అది ఏమైయున్నది? ఇది దేనికి సూచనయై యున్నది? ఐక్యము చేయుట!

104 మలాకీ 4లో ఆయన ఏమి చెప్పాడు? పునరుద్ధరిస్తాను! అదే పెంతెకొస్తు వర్తమానముతో, తిరిగి ప్రజలకు, అసలైన పెంతెకొస్తు విశ్వాసాన్ని పునరుద్ధరించుట, అదే పెంతెకొస్తు గురుతు, అదే పెంతెకొస్తు రుజువు, అదే

దేవుడు, అదే శక్తి, అదే ఉపదేశము, ప్రతీదీ కచ్చితముగా, అదే అగ్ని స్తంభము యొక్క రుజువుతో, అదే దమస్కు మార్గమున పౌలును తాకింది, ఆ దినమున చేసిన అవే కార్యములను చేస్తూ, ఈ దినమున మన మధ్య యున్నాడు. ఐక్యము చేయుట!

105 దేశములు ఐక్యమగుటను మనము చూస్తాము, ప్రపంచము ఐక్యమగుటను మనము చూస్తాము, సంఘములు ఐక్యమగుటను మనము చూస్తాము, వధువు ఐక్యమగుటను మనము చూస్తాము, వాక్యముతో వధువు ఐక్యమగుచున్నది. ఎందుచేత? వాక్యమే దేవుడైయున్నాడు. వాక్యము వలె...పెండ్లికుమారుని వలె (ఆయన వాక్యమై యున్నందున), పెండ్లికుమార్తె (వాక్యమును వినుచున్నదిగా), వారు ఒక ఐక్యతలోనికి ఏకముగా వస్తారు. వారు ఒక వివాహమువలె ఐక్యమవుతారు, చూడండి, వారు ఒక వివాహము కొరకు సిద్ధపడుచున్నారు, మరియు వారు ఒక్కటవుతారు. వాక్యము నీవుగా మారుచున్నది, నీవు వాక్యముగా మారుచున్నావు. యేసు అన్నాడు, "ఆ దినమున మీరు దానిని తెలుసుకొంటారు. తండ్రి అంతయూ, నేనైయున్నాను; నేనంతయూ మీరై యున్నారు; మీరంతయూ నేనై యున్నాను. నేను తండ్రియందును, తండ్రి నా యందును, నేను మీయందును, మరియు మీరు నా యందును యున్నారని, ఆ దినమున మీరు తెలుసుకొందురు." చూడండి? "ఆ దినమున." ఏ దినము? ఈ దినము! దేవుని యొక్క దాచబడిన మర్మములన్నియు, బయలుపర్చబడి యున్నవని మనము కనుగొంటాము. ఓ, దానిని నేను ఎంత ప్రేమిస్తానో!

106 ఓ, గమనించండి, సైన్సు మరియు వాక్యము ఎలా పోల్చబడినవో, వారు ఈ రోజున చేసినట్లుగా. ఇది వరకు వారు దానిని చేయలేకపోయారు. సరిగ్గా ఇప్పుడే వారు దానిని చేయగలుగుచున్నారు.

107 గమనించండి, ఆయన అన్నాడు, "ఆకాశపు సూచనలు, ఆకాశపు సూచనలు." సైన్సు మరియు జాతీయ సూచనలు; ఇప్పుడు వారు ఆకాశములో గొప్ప సూచనలను కలిగియున్నారు, వారు వ్యోమగాములను, సమస్తమూ కలిగియున్నారు. అయితే ఈ వ్యోమగాములు, సైన్సుకు ఏమి చేస్తున్నారు? అది వారికి భయమును తెస్తుంది. ఏ సమయములో, వారు వాటిని పైకి పంపి, పై నుండి బాంబులను వదులుతారో మనకు తెలియదు, మనము ఎంత మాత్రము ఇక వుండము. చూడండి? ఇప్పుడు వారు అట్టి రకమైన సూచనలను వారు కలిగియున్నారు, ఆకాశము క్రింద భయంకరమైనవి. చూడండి? అణు బాణములను, సమస్తమును వారు కలిగియున్నారు, అన్ని రకములైన సూచనలు.

108 మొన్నటి దినమున, వారు ఈ ఒప్పందముపై సంతకము చేశారు, వారు ఇక ఏ విధమైన బాంబులను పేల్చమని, కాని ఇప్పుడు నీళ్ళ క్రింద, నేల క్రింద, ఆలాగునే వాటిని పరీక్షిస్తున్నారు. చూడండి? "మేము దీనిని చేయము, నీవు దానిని చేయవద్దు అని ఒప్పందము పై సంతకము పెడతారు (కాని తిరిగి ఇంటికి వెళ్ళి, దానినే చేస్తున్నారు; మనకు తెలుసు, అక్కడ వాళ్ళును అదే చేస్తున్నారు)." చూడండి? వారి మధ్య ఏ మాత్రము నమ్మకము లేదు, ఒక్కటి కూడా లేదు. చూడండి? ప్రతి ఒక్కరూ మరొకరికి భయపడుతున్నారు. అది భయోత్పాతపు సూచన.

109 సైన్సు మరియు మనిషి, భయోత్పాతపు సూచనను, ఆకాశములలో ఉత్పత్తి చేశారు. అది కచ్చితముగా సత్యము. ఇప్పుడు ఒకరంటే ఒకరు భయపడుతున్నారు. అక్కడ ఆకాశపు సూచన ఇవ్వబడింది...ఇప్పుడు చూడండి, వారు ఆకాశములో కూడా, వారు భయోత్పాతపు సూచనను కలిగియున్నారు, వ్యోమగామిలో ఒక మనిషి; ఒక అణు బాణమును వేసి, మొత్తము దేశమును నాశనము చేయగలరు. వ్యోమగామిలో ప్రవేశించి, బయట నిలబడతారు. దానిని చేయకుండా వారు, ఏమి ఆపుటలేదు. నిశ్చయముగా వారు దానిని చేయగలరు, వారు కోరుచున్న సమయములో దానిని చేయగలరు. వారు కోరినట్లుగా ఆమెను బూడిద చేయగలరు, ఇప్పటి నుండి పదిహేను నిముషముల సమయములో. ఒకడు ఏమి చేయగలడు, మరొకడు కూడా అదే మార్గములో యున్నప్పుడు. కాబట్టి, మీరు చూడండి, వారు ఒక సూచనను కలిగియున్నారు, అయితే ఆ రకమైన సూచన వారిని భయపెడుతుంది.

110 వారు ఏకముగా ఐక్యమై, వారి శక్తులను ఏకముగా ఉంచుతున్నారు. స్వేచ్ఛా ప్రపంచము, వారి శక్తిని ఏకముగా ఉంచుతున్నారు. కమ్యూనిస్టులు వారి శక్తిని రష్యాతో ఏకముగా ఉంచుతున్నారు. ప్రతి ఒక్కరూ; ఒకరు మరొకరిని గూర్చి భయపడుతున్నారు. చూడండి, అది ఒక భయోత్పాతకమైన సూచన. అది నిజము. జాతీయ సూచనలు, తదితరమైనవి.

111 కాని సంఘము ఒక పరలోకపు సూచనను పొందింది: ఒక అంతరిక్ష వ్యోమగామి! ఆమేన్! అగ్ని స్తంభము రూపములో యున్న యేసు క్రీస్తు; పాత నిబంధనలో యున్నవాడు, ఆయన దమస్కు మార్గములో సౌలును కలుసుకొన్నాడు, అదే యేసు ఈ రోజున ఇక్కడ యున్నాడు! అది ఏమి చేసింది? అది భయాన్ని తెచ్చిందా? అది ప్రేమను తెచ్చింది, ఒకరితో ఒకరు ఒక ఐక్యత. ఆమేన్! ఒకరి పట్ల ఒకరికి భావన. అది దేవుని యొక్క ప్రేమను తెచ్చింది, ఓ, మనలను ఐక్యపర్చుచూ, ఒక వధువు ఐక్యతలోనికి, క్రీస్తు శరీరములోనికి మనలను తెస్తుంది. దానినే ఇప్పుడు అది చేయుచున్నది, ఈ దేవుని యొక్క గొప్ప ఐక్యత...

112 ఇక్కడ ఒక గుంపు, మరొక గుంపుతో పోరాడుటకు వారు తమ్మును తాము ఐక్యపర్చుకొనుచున్నారు, ఇక్కడ ఒక గుంపు, అక్కడ మరొక గుంపుతో పోరాడుతుంది. ఇక్కడ సంఘము వారికి మధ్యలో నిలబడియుంది; ఏమి సంభవిస్తుందో గమనించండి, అది వారితో ఐక్యమవుతుంది. అది కచ్చితముగా సత్యము. కాని, ఇప్పుడు, అది భయమును, నిరాశను తెస్తుందని మనము కనుగొంటాము.

113 కాని సంఘము, వధువు, ఒకే ఆత్మ క్రింద, దేవుని యొక్క ఆత్మ క్రింద, ఒకే దేవుని పరిశుద్ధమైన ఐక్యతలో, దేవునికి పరిశుద్ధమైన వధువుగా యుండుటకు, ఒకే దేవుని ద్వారా ఐక్యమగుచున్నది. అది నిజము, మొత్తము ఏకముగా; శరీరము యొక్క ఐక్యత. శరీరము వధువుగా కనిపెట్టుచున్నది; మనలను మనము వధువుగా పిలుచుకొన్నట్లుగా, అది వధువుగా యున్నది. కారణము వధువు యొక్క ఐక్యమయ్యే కాలము, సంఘము ఎంతో దగ్గరగా వచ్చుచున్నది. కనీసము మనము ఒకరిని ఒకరము దూరముగా విడువకుండా, అది తప్పక ఒక ప్రేమను మన మధ్య సృష్టించాలి. అది నిజము. ప్రార్థించమని నీవు ప్రజలను బ్రతిమలాడవలసిన పనిలేదు, దేవునిని ఆరాధించమని నీవు వారిని బ్రతిమలాడవలసిన పనిలేదు,

సరియైన దానిని చేయమని నీవు వారిని బ్రతిమలాడవలసిన పనిలేదు. వారు ఆయనతో ఎంత ప్రేమగా యుంటారంటే, చివరకు అది తప్ప అక్కడ ఏమియూ వుండదు.

114 ఒక నిజమైన చిన్న చక్కని బాలిక, తాను వివాహము చేసుకొనబోయే దృఢమైన యౌవ్వన మనిషిని, ఆమె ఎంతో వెర్రిగా ప్రేమించే, ఒక చిన్న బాలికను గూర్చి, నీవు ఏమి తలంచెదవు, తన సొంత ప్రాణము కంటే దాని భావము, ఆమెకు ఎంతో ఎక్కువైనది, మరియు వారు తిన్నగా వెంటనే వివాహము గావించబడబోవుచున్నారని ఆమెకు తెలుసు. ఆ వివాహ దినము సమీపిస్తూ యుండగా, ఆ చిన్నది, నేను మీకు చెపుతున్నాను, ఆమె అంతటా, “చుట్టూ నడుస్తూయుంటుంది.” చూడండి? ఆమె సమస్తమును సిద్ధము చేసుకొంటుంది; ఆమె సంపూర్ణముగా అతనికి వశపర్చుకొంటుంది. అది నిజము. అతనిని సంతోషపెట్టే సమస్తమును, ఆమె చేయగోరుతుంది. బాగున్నది, సంఘము ఈ దినమున తప్పక, ఆ విధానములో యుండవలసియున్నది, పరిశుద్ధాత్మ ద్వారా ముద్రించబడి, మన జీవితము క్రీస్తు ద్వారా దేవునిలో తప్పక ఎంతగానో భద్రపర్చబడవలసి యున్నది.

115 నేను ఇక్కడ మీకు ఉపదేశము చేయునదేమనగా, వివిధమైన ఈ సూచనలు సంభవించుటకు గూర్చి చెప్పుచున్నాను, దానిని చేయుటకు ఇప్పుడు నాకు సమయము లేదు; ప్రభువు చిత్తమైన యెడల మరొక వర్తమానములో చెపుతాను. అయితే ఇంకనూ ఒక చిన్న విషయము సంఘములో కొరతగా యున్నది. మనము దాని యొద్దకు వెళ్ళాలి, మనకు అది కావాలి, మరియు ఇప్పుడే తిన్నగా నేను దాని అంచున యున్నాను. చూడండి? మనము దాని యొద్దకు వెళ్ళాలి, నీవు తప్పక దానిని చేయవలసి యున్నది. నీవు దానిని చేయకపోయినట్లైతే, మీరందరూ తప్పక దానిని చేయాలి. ఏలయనగా చూడండి, దేవుడు సంఘమును ఏకముగా తీసుకొని, ఆ గొప్ప ఐక్యత కొరకు, పెండ్లి విందులోనికి వెళ్ళుటకు, ఐక్యమగుచున్న కాలము సమీపమైయున్నది: అప్పుడు దేవుడు మరియు మానవుడు, నిత్యత్వము కొరకు ఐక్యమవుతారు, అప్పుడు కాలములో యున్న జీవులమైన మనము, నిత్యమైన వానితో ఐక్యమవుతాము.

116 అది ఒకసారి మనుష్యకుమారుని రూపములో భూమిమీద జరిగించబడింది. యేసు క్రీస్తు యొక్క వధువుగా, ఇతర మనుషులను ఐక్యము చేయుటకు, ఆ శక్తిని తెచ్చుటకు తన ప్రాణమును ఇవ్వవలసియుండెను. ఇప్పుడు సంఘము దానికై అది, క్రీస్తు శరీరములో ఐక్యమగుచున్నది. ఇప్పుడు దానికై అది స్వేచ్ఛగా మారింది, ప్రతి చిన్న బంధకము నుండి కోయబడి, దానికై అది సిద్ధమగుచున్నది; ఏకముగా వచ్చుచున్నది, వారి మధ్య ఐక్యత; ఓ ఒక ప్రేమ, సంతోషము, మరియు పరిశుద్ధాత్ముడు వారి మధ్య కదలాడుచున్నాడు. ఓ, అయ్యో, ఎలాటి సమయము!

117 బాతులు సిద్ధపడుటను మనము చూస్తాము, కొంగలు సిద్ధమగుటను మనము చూస్తాము, జంతువులను మనము చూస్తాము---తేనెటీగలు సిద్ధమగుటను మనము చూస్తాము, మేఘములు వర్షించుట కొరకు సిద్ధపడుటను మనము చూస్తాము, సమస్తమును మనము చూస్తాము; ఆ గొప్ప నెట్టబడుట కొరకు ఎలా అది దానికై అది ఐక్యమవుతుందో. దేశములు యొక్క కట్టుబాటు, దేశములు ఏకముగా తమ్మును తాము కమ్యూనిజంలోనికి ఐక్యము

చేసుకొనుచున్నవి. పశ్చిమ దేశములు, తమ్మును తాము ఐక్యము చేసికొనుటను మనము చూస్తాము. సంఘము, ఈ ఇతరులు, అందరూ తమ్మును తాము ఐక్యము చేసుకొనుటను మనము చూస్తాము. కాబట్టి ఏ ఇతర సమయములో అది పరిపూర్ణముగా సాధ్యపడలేదు; ఇరవై సంవత్సరముల క్రితము, ఈ విధానములో అది యుండియుండలేదు. పది సంవత్సరముల క్రితము, అది ఆలాగున యుండి యుండలేదు, ఇప్పుడే తిన్నగా అది ఆలాగున యుండవలసి యున్నది. చూడండి, ఏలయనగా ఈ వాదములు, ఇలాటివి ఈ స్థానమునకు వచ్చి యుండలేదు.

118 ఇప్పుడు మేల్కొనండి! తిన్నగా, మిమ్ములను మీరు దులుపుకొని, నీవు ఎక్కడ యున్నావో చూసుకో! మనము ఎక్కడ యున్నాము? ఆ జ్ఞానుల వలె, మనము తిన్నగా వాక్యపు వరుసలో యున్నాము, మరియు ప్రభువు యొక్క వెలుగు, మన దారిపై ప్రకాశించుచున్నది. సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమ. మనకు యేసు క్రీస్తును ఇచ్చిన దేవునికి, మనము ప్రేమించు వానికి, ఈ స్థానమునకు మనలను తెచ్చిన దేవునికి మహిమ కలుగును గాక. మనము ఆయన యొక్క రక్తపు వెలతో కొనబడిన ఆయన ప్రజలము.

119 ఓ, అయ్యో! ఐక్యమగుచున్న కాలము వచ్చినపుడు, ఆయన ఆత్మ యొక్క బంధములో ఐక్యమగుటను, మనము చూస్తున్నాము, అది ఆయన ఆత్మ కాదా? నిశ్చయముగా, అది ఆయన ఆత్మ. అది ఎందుచేత? అది ఆయన వాక్యమైయున్నది, ఆయన...అది వాక్యము యొక్క ఆత్మయైయున్నది. ఆ ఆత్మ యొక్క వాగ్దానము, మన మీదకు వచ్చి, దానికై అది తిన్నగా చూపుచూ, సత్యమని రుజువు చేస్తున్నది, అది అదే ఆత్మ కాదా? అరణ్యములో మోషేతో యున్నది ఆయనే! యేసు క్రీస్తు మీద యున్నవాడు ఆయనే! దమస్కు మార్గమున, సౌలును కలుసుకొన్న వాడు ఆయనే! ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడు! ఆయన అదే కార్యమును చేస్తున్నాడు.

120 దేశములు ఏకమగుటను మనము చూస్తాము, సంఘ నాయకులు ఏకమగుటను మనము చూస్తాము, కమ్యూనిజం ఏకమగుటను మనము చూస్తాము, వాదములు ఏకమగుటను మనము చూస్తాము, ఇవన్నియూ మనము చూస్తున్నాము; మరియు వధువు, వాక్యముతో ఐక్యమగుటను ఇప్పుడు మనము చూస్తాము. ఓ, అయ్యో! పరిశుద్ధులు లేచి, సజీవమైన వారితో ఐక్యమై, వెళ్ళి క్రీస్తుతో ఐక్యమై, నిత్యత్వమంతా ఆయనతో యుండుటకు ఐక్యమవుతుంది.

121 క్రీస్తుతో ఈ రాత్రి, ప్రతి ఒక్కరూ ఐక్యమగుటకు, మనమేమైయున్నామో మన సమస్తమును, మనకు కలిగియున్న సమస్తమును, మన పూర్తి ఆత్మ, శరీరము, మనస్సు, యేసు క్రీస్తు స్వాధీనమై, ఆ ఐక్యము చెందు కాలము కొరకు ఎదురుచూచుటకు, దేవుడు మనకు సహాయము చేయును గాక.

దేవుని బూర మ్రోగినపుడు, సమయము ఇక ఎంత
  మాత్రమూ ఉండదు,
ప్రకాశమానమైన, చక్కని ఉదయము బ్రద్దలవుతుంది;
క్రీస్తు నందున్న మృతుల లేచి, అదిగో ఆవలిగట్టున
  (సజీవమైన వధువుతో) ఏకముగా కొనిపోబడుటకు,
  ప్రోగవుతారు.

122 ఐక్యత వైపు చూడండి! దేవుడు సంఘమును వాక్యముతో ఐక్యపర్చుచున్నాడు, వాక్యమును సంఘముతో ఐక్య పర్చుచున్నాడు, ఆ ప్రకారము ఇద్దరూ ఒక్కటిగా మారతారు, "దీనిని చెప్పండి, అది సంభవిస్తుంది. దీనిని చేయండి, అది సంభవిస్తుంది. ఇది అంతే; ఇది మీ ముందున్న నేను, ఇది రుజువు చేయుచున్నది నేను; ఇది మీతో యున్న నేను." మంచిది.

123 ఇప్పుడు బూర ఊదబడుటకు సమయము వస్తుందని మనము కనుగొంటాము, ఆ వెనుక నిద్రించుచున్న పరిశుద్ధులు, మనము లేకుండా వారు పరిపూర్ణులు కారు; వారు మనపై ఆధారపడుచున్నారు (హెబ్రీ 11); వారు ఏకమై వచ్చినపుడు, వారు సజీవమైన వారితో ఐక్యమవుతారు. సంఘము వాక్యముతో ఐక్యమవుతుంది, అప్పుడు సంఘము మరియు వాక్యము ఒక్కటిగా ఐక్యమవుతుంది, వచ్చుచున్న వాని వలె. నిద్రించిన పరిశుద్ధులు, సజీవమైన పరిశుద్ధులతో ఒక్కటిగా ఐక్యమవుతారు; మరియు అందరూ, గొర్రెపిల్ల వివాహోత్సవపు విందు కొరకు, అదిగో క్రీస్తుతో ఒక్కటిగా ఐక్యమగుటకు వెళతారు.

124 ఇది ఐక్యమగు కాలము, సూచనలు ప్రతి చోట ఎగురుచున్నవి. దేశములో సూచనలున్నవి, కమ్యూనిజంలో సూచనలున్నవి, పశ్చిమ ప్రపంచములో సూచనలున్నవి, సంఘముల సమాఖ్యలో సూచనలున్నవి. ఈ రాత్రి పరిశుద్ధాత్మ యొక్క ఆశ్రయములో సూచన ఇక్కడ యున్నది, మరియు దేవుని యొక్క వాక్యము దానిని సత్యమని రుజువు చేయుచున్నది. ఆమేన్! ఐక్యమగుచున్న కాలము! ఐక్యమగుచున్న కాలము యొక్క సూచన!

మన తలలు వంచుదాము.

125 ప్రభువైన యేసు, నా దీన హృదయము సంతోషముతో గంతులు వేయుచుండగా, నేను అవకాశములను చూస్తున్నట్లుగా, (నేను ఒక మధ్య-వయస్కుడను), కాని ఇంకనూ నీవు ఈ తరములోనే వస్తావనే అవకాశములను నేను చూస్తున్నాను; సజీవుడనై, ఇక్కడ నిలబడి, ఆ బూర మ్రోగుటను చూస్తాను, "అపవిత్రుడు ఇంకనూ అపవిత్రుడుగానే యుండనిమ్ము. నీతిమంతుడు ఇంకనూ నీతిమంతుడుగానే యుండనిమ్ము, పరిశుద్ధుడు ఇంకనూ పరిశుద్ధుడు గానే యుండనిమ్ము," ఓ ప్రభువైన దేవా!

126 ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము, ఒక్క క్షణములో, రెప్ప పాటులో, ఏమి జరుగుచున్నదో అప్పుడు లోకమునకు తెలియదు, కాని అకస్మాత్తుగా, నీకు ముందుగా వెళ్ళిపోయిన నీ ప్రియులు, నీతో తిరిగి ఐక్యమగుటకు వచ్చుటను, నీ ముందు ప్రత్యక్షమగుటను చూస్తావు. ఒక్క క్షణములో, రెప్ప పాటులో మార్పు చెందుతాము; మరియు ఆకాశ మండలములో ప్రభువును ఎదుర్కొనుటకు కొనిపోబడతాము. అప్పుడు సదాకాలము, ఆయనతో ఐక్యమవుతాము, ఎన్నడూ ఆయన సన్నిధి నుండి తిరిగి దూరము కాము.

127 ఇప్పుడు మనము ఒకే ఆత్మలో ఐక్యమగుట, ప్రభువా, అది ఎలాటి ఒక గొప్ప సంగతియై యున్నది. ఒకే ఆత్మ, పరిశుద్ధాత్మ, వాక్యమును తన అదుపులో కలిగియున్నాడు, మనలోనికి వస్తుంది. మనకై మనము యేసు క్రీస్తుతో ఐక్యమగుటకు, లోకమంతటి నుండి, కత్తిరింపబడి స్వేచ్ఛగా చేయబడుట, అది

ఎలాటి ఆధిక్యత, ఎలాటి గొప్ప కార్యమైయున్నది. ఒక దినమున, భౌతికమైన రూపములో, ఆయన వంటి మహిమపర్చబడిన ఆయన సొంత శరీరముతో, ఆ వివాహోత్సవపు విందు బల్ల నొద్ద కూర్చొని, ఆయనతో ఐక్యమై, ఆయనతో వివాహములో, ఆయనతో వివాహము గావించబడుటను తలంచుట; రాబోవు అన్ని యుగముల గుండా, అంతము లేని నిత్యత్వము గుండా, పెండ్లికుమార్తె మరియు పెండ్లి కుమారుడుగా జీవించుట.

128 ప్రభువైన దేవా, ఇది ఒక కట్టు కథ యొక్క తలంపువలె ప్రజలకు యుండకుండును గాక, అయితే అది ఒక యథార్థతయై, ఒక ఆకలి దాహాన్ని ప్రజలలో కలిగించును గాక...వార్తా పత్రికలు చదువుతూ యుండగా, రేడియోలో వార్తలు వింటూ, వార్తా పత్రికలు చదువుచుండగా, ఇది ఐక్యమగుచున్న కాలమని వారు చూచుదురు గాక. సూచనలు ప్రకాశించుచున్నవి.

129 ప్రభువైన దేవా, ఈ చివరి దినములలో వారు ఏమి చేస్తారో, మేము స్త్రీలను గూర్చి మాట్లాడినట్లుగా; ఈ చివరి దినములలో సంఘము ఏమి చేయబోవుచున్నదో; సంఘయుగములు ఏలాగు యుండబోవుచున్నావో, ముద్రలు ఏలాగు యుండబోవుచున్నవో, ఈ మిగిలిన కార్యములన్నియు. నోవహు దినములలో యుండినట్లుగా, మేము చూస్తాము. సొదొమ మరియు లోతు దినములలో యుండినట్లుగా మేము చూస్తాము, అప్పుడు ప్రభువు యొక్క దూత, తన్ను తాను మానవ శరీరములో తెలియపర్చుకొని, ఆవు మాంసమును తిని, ఆవు పాలను త్రాగియున్నాడు, రొట్టెను తిన్నాడు; మరియు అక్కడ నిలబడి, ఆయన వెనుక ఏమి సంభవించుచున్నదో చెప్పాడు. మనుష్యకుమారుడు వచ్చే సమయములో అదే విషయము సంభవిస్తుందని యేసు చెప్పాడు.

130 ప్రభువైన దేవా, మేము పిరమిడ్‌ను చూశాము, అక్కడ మేము ఎలా దానిని నిర్మించామో, ఇవన్నియు దానికి ఎలా జత చేయబడినవో చూశాము; మరియు మేము అంత్య కాలములో యున్నామని కనుగొంటాము, మూల రాయి కొరకు కనిపెట్టుచున్నాము. దేవునికి మహిమ! తండ్రీ, మా ప్రార్థన యేమనగా, నీవు ప్రజలను ఇప్పుడు త్వరగా మేల్కొల్పి, దైవిక ప్రేమతో, యేసు క్రీస్తుకు గౌరవముగా, మరియు ఒకరికి ఒకరు గౌరవముగా, ఏకముగా మమ్మును ప్రోగు చేయుము.

131 ఇక్కడ ఎవరైనా ఈ రాత్రి, ఆ నిరీక్షణ మీతో విశ్రమించనట్లైతే, మీ చేతిని ప్రభువునకు ఎత్తి, "ప్రభువైన దేవా, నన్ను నీతో ఐక్యము చేయుము, నన్ను నీతో ఐక్యము చేయుము," అని చెపుతారా? సోదరుడా, ప్రభువు నిన్ను దీవించును గాక. ప్రభువు నిన్ను, నిన్ను, మరియు నిన్ను దీవించును గాక; అవును. "ప్రభువా, నన్ను నీతో ఐక్యము చేయుము." అవును! ఓ, అయ్యో!

దేశములు బ్రద్దలగుచున్నవి, ఇశ్రాయేలు మేల్కొనుచున్నది,

132 అక్కడ యున్న ఇశ్రాయేలును చూడండి, ఒక్కటిగా ఐక్యమైనది. ప్రపంచమంతటి నుండి ఇశ్రాయేలు తమ్మును తాము ఐక్యము చేసుకొనుటకు వచ్చియున్నారు, మరియు ఇప్పుడు వారు ఒక దేశముగా యున్నారు. వారి సొంత పతాకముతో, సొంత డబ్బుతో, సొంత సైన్యముతో, సమస్తమును కలిగి, వారు ఒక ఐక్య రాజ్యముగా వున్నారు; వారు ఎన్నడైనా యుండవలసియుంటే, ఇప్పుడు వారున్నారు. ఇశ్రాయేలు ఐక్యమైనది, రోము ఐక్యమైనది, సంఘము ఐక్యమైనది.

మరియు వధువు ఐక్యమగుచున్నది, ఆమేన్; వచ్చుచున్న ఆ గొప్ప ఐక్యత. అది ఏమిటి? అదంతయూ ఆ సూచనకు, ఆ ముఖ్యమైన మూల సూచనకు, పైకి కదులుతుంది, యేసు మరియు ఆయన వధువు, ఒక్కటిగా ఐక్యమగుచున్నారు.

133 తండ్రీ, దేవా, ఈ ప్రజల కొరకు నేను అడిగిన దీవెనలను దయచేయుము, దానిని కోరుచూ, వారు చేతులను ఎత్తియుండగా, హృదయముతో మరియు ఆత్మతో మేము నీతో ఐక్యమగుదుము గాక. ప్రభువైన దేవా, మమ్ములను శుద్ధిచేసి, నీ వారిగా చేసికొమ్ము; ప్రభువా, దానిని దయచేయుము. మాకు తెలిసినది మరియు మేము చేయగలిగినదల్లా, నిన్ను అడుగుటయే. అలాగైతే, మేము దానిని అడిగి, నమ్మినపుడు, మేము తప్పక దానిని పొందుతామని నీవన్నావు; ప్రభువా, నేను దానికొరకు ఎదురుచూస్తున్నాను. యేసు క్రీస్తు నామములో నీకు వందనములు, చెపుతున్నాను. ఆమేన్.

నేను ఆయనను ప్రేమిస్తాను, నేను ఆయనను ప్రేమిస్తాను,
ఏలయనగా మొదట ఆయన నన్ను ప్రేమించాడు,
మరియు కల్వరి మ్రాను మీద,
నా రక్షణను కొన్నాడు. (ఆమేన్. ఓ, అయ్యో!)

ఇదిగో, పెండ్లికుమారుడు వస్తున్నాడు!
అర్ధరాత్రి కేకను నేను వింటాను!
మన మందరము బయటకు ఉంచుకొన్నట్లైతే, మనము ఆర్భాటము తో పైకి వెళతాము,
మరియు ఆకాశములో ఆయనను కలుసుకొంటాము.

కనిపెట్టి ప్రార్థనచేయు, నా సోదరుడా,
నీ కిరీటమును ఎవరూ తీసుకోనియ్యకు,
కారణము నులివెచ్చనివారు, మరియు వెనుకకు జారినవారు
వివాహపు వస్త్రమును ధరింపరు.

134 అది నిజము. అర్ధరాత్రి కేక కొరకు మనము సిద్ధపడదాము. నీవు అనుకొనని ఘడియలో అది రాబోవుచున్నది. అక్కడ ఒక కేక యున్నది, అవిశ్వాసపు లోకము మధ్యలో కాదు; అది ఒక రహస్యమైయున్నది. కాని దానికొరకు ఎదురుచూస్తున్న విశ్వాసులు, నక్షత్రములు వరుసలోనికి వచ్చుటను మీరు చూస్తారా? చూడండి? అది దేనిని ఉత్పత్తి చేసింది? అది సరిగ్గా మొదటిసారి చేసినట్లుగానే చేసింది. చూడండి, ఇక్కడ మనమున్నాము, ఆ సూచనలు వచ్చుచున్నవి.

ధన్యమైన ఆయన రాకడ యొక్క సూచనలు మనము చూస్తాము,
అదిగో చూడు, అదిగో అంజూరపు ఆకులు ఇప్పుడు పచ్చగా మారుతున్నవి;
రాజ్య సువార్త ప్రతి దేశమునకు వెళ్ళింది;
మనము సమీపములో యున్నాము, అంతము చూడగలము.

అప్పుడు, సంతోషముగాను, ధన్యమైన ఆయన ప్రత్యక్ష
రాకడ వర్తమానమును దూరముగా, చాటుదాము,

135 అది నిజమేనా? ఓ, ఆయన ధన్యమైన ప్రత్యక్షత వర్తమానమును చాటుదాము! దానినే మనము తప్పక చేయవలసియున్నది. "సిద్ధపడండి, నీ దేవుని కలుసుకొనుటకు తయారుకండి," అని ప్రతి ఒక్కరికి చెప్పండి. ఆమేన్! నేను ఆయనను ప్రేమిస్తాను. ఓ, నేను ఆయనను ఎలా ప్రేమిస్తానో. ఇప్పుడు, మనము మన పాదములపై నిలబడదాము. మేము ఒకరిని ఒకరము రమ్మని పిలుచుచుండగా, చుట్టూ వెళ్ళి ఎవరితోనైనా కరచాలనము చేసి, ఇలా చెప్పండి:

మనము తిరిగి కలుసుకొనువరకు! (ఇప్పుడు, కరచాలనము
చేయండి)...తిరిగి మనము కలుసుకొను వరకు!
మనము తిరిగి యేసు' పాదముల నొద్ద కలుసుకొనువరకు;
తిరిగి మనము...

గుర్తుంచుకోండి, నీకు ఒక పిలుపు వస్తుంది. మన తరువాత కూటము బహుశ ఆయన పాదముల వద్ద.

మనము తిరిగి కలుసుకొను వరకు దేవుడు మీతో
యుండును గాక!

136 ఇప్పుడు, మనము తిరిగి కలుసుకొనకముందు, కొంచెము ఆలోచించండి; మనము ఆదివారము ఉదయము కాని, లేక బుధవారము రాత్రి గాని కలుసుకొనక మునుపు, మొదటి విషయము నీకు తెలుసా...బహుశా, ఎవరో తప్పిపోతారు. ఇతను తప్పిపోయాడు, వారందరూ వెళ్ళిపోయారు. ఓ, నీ భర్త తప్పిపోవుటను తలంచుట, లేక నీ భార్య తప్పిపోవుటను తలంచుట, మరియు యోహాను భార్య తప్పిపోవుట, లేక అక్కడ పిల్లలు తప్పిపోవుట. అంతా సంభవించింది (ఏమి జరిగింది?), అప్పుడు నీవు వెనుక విడవబడ్డావు!

ఓ, ఎలాటి ఏడ్పులు, పండ్లు కొరుకుట, తప్పిపోయిన వారి
కర్మను గూర్చి చెప్పబడినపుడు,
వారు బండలకు మరియు కొండలకు మొఱ్ఱపెడతారు,
(ఇశ్రాయేలు తిరిగి పట్టణములోనికి, ఆలయములోనికి
వెళ్ళినట్లు.)
వారు ప్రార్థించారు, కాని వారి ప్రార్థనలు చాలా
ఆలస్యమైపోయినవి. (వారు వర్తమానమును త్రోసి
వేశారు.)

137 ఓ, సోదరుడా, అది ఎన్నడూ చేయవద్దు. నీవు ఏమి చేసినా, ఆ కారణము కొరకు సాహసముగా నిలబడు! అవునండి!

138 ఇప్పుడు, మనము తిరిగి కలుసుకొనుటకు, దీనిని మనము చేద్దాం:

యేసు నామమును నీతో తీసుకొమ్ము,
ప్రతి చింత నుండి ఒక కేడెముగా;
శోధనలు నిన్ను చుట్టి ముట్టినప్పుడు, (నీవు ఏమి చేస్తావు?)
ప్రార్థనలో ఆ పరిశుద్ధ నామమును ఊదుము.

ప్రశస్తనామము, ఓ, ఎంత మధురము!
భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము;
ప్రశస్తమైన నామము, ఓ ఎంత మధురము!
భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము.

139 దానిని ఆలపిస్తూ యుండగా, మన తలలు వంచుదాము.

యేసు నామమున వంగుట,
ఆయన పాదముల నొద్ద సాగిలపడుట,
పరలోకములో రాజులకు రాజు...ఆయనకు కిరీటము పెట్టుము,
మన ప్రయాణము ముగిసినపుడు. (అది, ఒక రోజున యుంటుంది.)

ఓ ప్రశస్తమైన నామము, ప్రశస్తమైన నామము, ఓ ఎంత మధురము!

మనము తిరిగి కలుసుకొనువరకు, దేవుడు మీకు తోడుగా యుండును గాక.

భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము;
ప్రశస్తమైన నామము, ఓ, ఎంత మధురము! ఎంత మధురము!
భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము.

**కాలమును మరియు సూచనను ఐక్యము చేయుట** TEL63-0818

(The Uniting Time And Sign)

ఈ వర్తమానమును 1963వ సంవత్సరము ఆగష్టు 18 వ తారీఖున, అమెరికా దేశములోని, ఇండియానా రాష్ట్రములోని, జఫర్‌సన్‌విల్ లోనున్న బ్రెన్‌హాం టాబర్నికల్ లో, ఆదివారం సాయంకాలమున సహోదరుడు విలియం మారియన్ బ్రెన్‌హాం గారు ప్రసంగించియుండిరి. మేగ్నిటిక్ టేప్ రికార్డింగ్ నుండి నోట చెప్పిన వర్తమానమును ముద్రించబడిన పుటల పైకి సక్రమముగా బదిలీ చేయుటకై ప్రతియొక్క ప్రయత్నము చేయబడినది. ఈ వర్తమానమును ఉన్నది ఉన్నట్లుగా ముద్రించబడి Voice of God Recordings వారిచే ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.

TELUGU

©2020 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

## కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హో ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org